RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి
తెలంగాణ తల్లి
ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :333 సోమవారం , మార్చి 30, 2026, పేజీలు -20 వెల :5/-

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ




తెలంగాణ పత్రిక ప్రతినిధి : కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, - మిగతా2లో

## తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుకు ఆమోదం

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. అలాంటి వారి జీతంలో 15 శాతం వరకు కోత విధించేందుకు ఉద్దేశించిన కీలక బిల్లును ఆదివారం తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తించనుంది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, వయోవృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభలో "తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు, 2026"ను ప్రవేశపెట్టగా, సభ్యులందరూ దీనికి మద్దతు తెలిపారు. ఈ కొత్త చట్టం ప్రకారం, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని తేలిన ఉద్యోగుల స్థూల జీతం (గ్రాస్ శాలరీ) నుంచి 15 శాతం కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రులకు చెల్లిస్తారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వృద్ధ తల్లిదండ్రులకు - మిగతా2లో



## రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అంతర్జాతీయంగా ధరలు పెరుగుతున్నప్పటికీ, సామాన్యులపై భారం మోపవద్దనే ఉద్దేశంతో కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని, రాష్ట్రాలు కూడా తమ పరిధిలోని వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక - మిగతా2లో

## కౌశిక్ రెడ్డి వ్యవహారం ఎథిక్స్ కమిటీకి సిఫారసు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పి. కౌశిక్ రెడ్డి వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. సీనియర్ సభ్యుడు, దళిత నేత కడియం శ్రీహరి పట్ల ఆయన అనుచితంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదివారం ప్రకటించారు. అంతకుముందు,- మిగతా2లో



## ఎల్డీఎఫ్, యూడీఎఫ్ దోపిడీ నుంచి మార్పును కోరుతున్న ప్రజలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : కేరళలో కాంగ్రెస్-లెఫ్ట్ పార్టీల మధ్య సంబంధాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశ్నించారు. రెండు పార్టీలు పరస్పర ప్రత్యర్థులుగా కనిపిస్తూ, వంతులవారీగా రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో ప్రతిసారి ఎవరికి ఎవరు 'బీ' టీమ్ అనే ప్రశ్న తలెత్తుతుందని, 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్-లెఫ్ట్ కలిసి - మిగతా2లో

## తెలంగాణలో ప్రజాస్వామ్యం పై దాడి జరుగుతోంది

తెలంగాణ పత్రిక ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి.. తన బావమరిది, తమ్ముడి పై ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దీనిపై హౌస్ కమిటీ విచారణకు తాను సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. 'మీ తమ్ముడి అవినీతిపై విచారణకు సిద్ధమైతే.. నేనూ సిద్ధమే. మీ బావమరిది అమృత్ టెండర్లు, సింగరేణిలో అవినీతిపై కమిటీ వేసేందుకు నీవు సిద్ధమైతే.. దానికీ సిద్ధమే' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఛాలెంజ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై హౌస్ కమిటీ, సీఐడీ విచారణలు వద్దని.. తామిద్దరమే కలిసి సిట్టింగ్ జడ్జి విచారణకు వెళ్దామంటూ సీఎంకు సవాల్ విసిరారు. - మిగతా2లో



## హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం సలహా

తెలంగాణ పత్రిక ప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి సీఎం రేవంత్ రెడ్డి పోవడం లేదని ఆరోపించారు. కల్వకుంట్ల కవిత, కేటీఆర్‌లకు సయోధ్య కుదుర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నరని వ్యంగ్యంగా అన్నారు. హరీశ్ రావును మాత్రమే లక్ష్యంగా చేసుకుని కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరంలో జరిగిన రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరిపితే - మిగతా2లో



## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : గల్ఫ్ ప్రాంతం నుంచి రెండు భారీ ఎల్పీజీ క్యారియర్లు సురక్షితంగా భారత్ తీరం వైపు ప్రయాణిస్తున్నాయి. బీడబ్ల్యూ టీవైఆర్, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ అనే ఈ నౌకల్లో సుమారు 94,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ఈ మేరకు ఆదివారం కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, బీడబ్ల్యూ టీవైఆర్ నౌక - మిగతా2లో


## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ - మిగతా2లో



## టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం సిటీ సెంటర్లో 200 కోట్ల ప్రాపర్టీ కబ్జా పెట్టారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : దీని పై ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం ఆధారాలు తెచ్చి మాట్లాడుతున్నాను నేను చేసిన ఆరోపణలు నిరూపించలేకపోతే 24గంటల్లో నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను హరీశ్ రావు, కేటీఆర్ లకు దమ్ముంటే ఇది నిజం కాదని నిరూపించాలి, లేదంటే తమ ఎమ్మెల్యే పదవికి రాజీనామా - మిగతా2లో



## అమెరికాకు భారీ ఎదురుదెబ్బ.. అవాక్స్ విమానం ధ్వంసం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఇరాన్ మిస్సైల్ దాడుల్లో ఇటీవల అమెరికాకు చెందిన కీలక నిఘా విమానం ఒకటి ధ్వంసమైనట్టు వార్తలు వెలువడ్డాయి. మార్చి 27న సౌదీలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ఈ-3 సెంట్రీ ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (అవాక్స్) అనే నిఘా విమానం ధ్వంసమైనట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. - మిగతా2లో

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన

-మొదటిపేజీ తరువాయి

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విదేశాల నుంచి ఇంధన సరఫరా సకాలంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఇంధన నిల్వలపై వస్తున్న వదంతులను ఆయన ఖండించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారంటూ సాగుతున్న ప్రచారాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు.ఇంధన కొరత భయంతో పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధించే ప్రసక్తే లేదని, కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దానిని నమ్మవద్దని కోరారు. గతంలో కొన్ని కంపెనీలకు సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనని, అయితే ప్రస్తుతం ఆ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని వెల్లడించారు.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి

-మొదటిపేజీ తరువాయి

మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్‌రావు ఈ కుంభకోణాన్ని బయట పెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు

-మొదటిపేజీ తరువాయి

మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, బీడబ్ల్యూ టీవైఆర్ నౌక మార్చి 31న ముంబైకి, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ నౌక ఏప్రిల్ 1న న్యూ మంగళూరుకు చేరుకోనున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నౌకలు, నావికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, గత 24 గంటల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 18 భారత నౌకలు, 485 మంది భారత నావికులు ఉన్నట్లు తెలిపింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీ షిప్పింగ్), నౌకల యజమానులు, భారత రాయబార కార్యాలయాలతో కలిసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ 24ఐ7 పనిచేస్తోందని, ఇప్పటివరకు 942 మంది నావికులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయపడిందని పేర్కొంది. గత 24 గంటల్లో నలుగురు నావికులను తరలించినట్టు తెలిపింది. భారత్‌లోని అన్ని ఓడరేవుల్లో కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయని, ఎక్కడా రద్దీ లేదని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. విదేశాంగ శాఖ, ఇతర సముద్రయాన భాగస్వాములతో కలిసి నావికుల సంక్షేమం, నిరంతరాయ సముద్ర కార్యకలాపాల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపింది.

## టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం సిటీ సెంటర్లో 200 కోట్ల ప్రాపర్టీ కబ్జా పెట్టారు

-మొదటిపేజీ తరువాయి

దీని పై ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం ఆధారాలు తెచ్చి మాట్లాడుతున్నాను నేను చేసిన ఆరోపణలు నిరూపించలేకపోతే 24గంటల్లో నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను హరీశ్ రావు, కేటీఆర్ లకు దమ్ముంటే ఇది నిజం కాదని నిరూపించాలి, లేదంటే తమ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. నేనిప్పుడే నా రాజీనామా పత్రం ఇస్తున్నా.. దమ్ముంటే వారు కూడా తమ రాజీనామా పత్రం ఇచ్చి సవాల్ స్వీకరించాలి కోట్లు కోట్లు కొల్లగొట్టిన దొంగలే దొంగ అని మొత్తుకుంటు న్నారు, ఎందకు వారిని జైల్లో వేయకూడదు. పార్టీ కార్యాలయాల పేరిట కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకున్నవారు ఈ రోజు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారు.అసెంబ్లీలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.

## అమెరికాకు భారీ ఎదురుదెబ్బ.. అవాక్స్ విమానం ధ్వంసం

-మొదటిపేజీ తరువాయి

గగనతలంలో శత్రుదేశ విమానాలు, మిసైల్స్ వంటి వాటిపై నిఘా పెట్టేందుకు ఈ విమానం ఉపయోగపడుతుంది. 1970ల్లో అమెరికా దీన్ని అభివృద్ధి చేసింది. ఈ విమానం దాదాపు 250 మైళ్ల వరకూ రాడార్ కవరేజీని ఇస్తుంది. కేవలం నిఘా విమానంగానే కాకుండా ఇది కమాండ్ కంట్రోల్ సెంటర్‌గా కూడా పనిచేస్తుందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఒక్కో విమానం ఖరీదు దాదాపు 700 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని సమాచారం. ఇరాన్ జరిపిన తాజా దాడిలో అవాక్స్‌తో పాటు పలు కేసీ-135 ఏరియల్ రీఫ్యూలింగ్ ట్యాంకర్లు కూడా దెబ్బతిన్నట్టు సమాచారం. ఈ విమానాల సాయంతో యుద్ధ విమానాలకు గాల్లో ఉండగానే ఇంధనాన్ని నింపుతారు. అవాక్స్ విమానం ధ్వంసం కావడంతో అమెరికా మిలిటరీ చర్యల మధ్య సమన్వయంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుకు ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కల్పించడంలో ఈ బిల్లు ఒక చరిత్రాత్మక ముందడుగు అని అభివర్ణించారు. సమాజంలో మానవ సంబంధాలు, బంధుత్వాలు బలహీనపడి, కేవలం సంపాదన, భౌతిక సుఖాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నవారు కన్నీరు పెట్టే పరిస్థితి రావడం సమాజానికి మంచిది కాదు. తల్లిదండ్రులను గౌరవించని వారిలో భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చాం" అని సీఎం స్పష్టం చేశారు. 2007లో కేంద్రం చట్టం తెచ్చినా ఆశించిన ఫలితాలు రాలేదని, అందుకే ఈ బిల్లును ఒక సామాజిక బాధ్యతగా తీసుకొచ్చామని తెలిపారు. "ఏ ఒక్క తల్లి లేదా తండ్రి తమ చివరి రోజుల్లో నిరాశ్రయులు కాకూడదన్నదే మా ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమాజంలో ఏ కుటుంబంలోనూ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదన్న బలమైన సంకల్పంతోనే ఈ రోజు శాసనసభలో ఒక కీలకమైన బిల్లును ప్రవేశపెట్టాం. వృద్ధాప్యంలో కన్నవారికి అండగా నిలవాలనే బాధ్యత, భావోద్వేగంతో ఆలోచించి "తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ, మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు - 2026"ను సభ ముందుకు తీసుకొచ్చాం. తల్లిదండ్రుల పట్ల భక్తి లేనివారిలో భయాన్ని కలిగించడమే ఈ చట్టం ఉద్దేశం. ఈ రోజుల్లో మనిషి బంధాలు, అనుబంధాలను మరిచిపోయి భౌతిక సుఖాల కోసం పాకులాడుతున్నాడు. చివరికి పేగుబంధాన్ని కూడా విస్మరిస్తున్నాడు. కన్నవారి కన్నీళ్లు ఈ సమాజానికి అస్సలు మంచిది కాదు. పిల్లలు, మహిళల రక్షణ కోసం మన దేశంలో ఎన్నో చట్టాలున్నాయి. కానీ వృద్ధుల సంరక్షణ విషయంలో ఉన్న చట్టాలు సరిపోవడం లేదు. బతికున్నప్పుడు గుక్కెడు మెతుకులు పెట్టని బిడ్డలు, వారు పోయాక ఆస్తుల కోసం కొట్లాడుకోవడం చూస్తుంటే చాలా బాధగా ఉంటుంది. పురాణాల్లో శ్రవణ కుమారుడు తల్లిదండ్రుల సేవకే జీవితాన్ని అంకితం చేశాడు. మనందరం ఆయన్ను ఆదర్శంగా తీసుకుంటే ఇలాంటి చట్టాల అవసరమే రాదు. కానీ నేటి పరిస్థితులు అలా లేవు. వేలకోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించిన రేమండ్స్ అధినేత విజయ్ పథ్ సింఘానియా తన ఆస్తినంతా కొడుక్కి రాసిచ్చి, చివరి రోజుల్లో సొంత ఇంటి నుంచి గెంటేయబడి అద్దె ఇంట్లో ఉండాల్సిన దుస్థితిని చూశాం. "పిల్లలకు సర్వస్వం ఇచ్చి నేను పెద్ద తప్పు చేశాను, నాకంటే దారుణమైన స్థితి ఏ తండ్రికీ రాకూడదు" అని ఆయన తన ఆత్మకథలో రాసుకున్న మాటలు మనసును కలిచివేస్తాయి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో ఒకరు కాకపోయినా మరొకరు పెద్దవాళ్లను చూసుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నాకు తెలిసిన ఒక ప్రజాప్రతినిధే తండ్రికి క్యాన్సర్ వస్తే చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేశాడు. ఇలాంటి వారిని సమాజం బహిష్కరించాలి. అందుకే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులే కాదు, ప్రజాప్రతినిధులమైన మనల్ని కూడా ఈ చట్టం పరిధిలోకి చేర్చాం. ఈ చట్టంతో అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని నేను చెప్పడం లేదు. కానీ, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు ఒక భరోసా, ధైర్యం ఇవ్వాలన్నదే మా ప్రయత్నం. ఇది ఒక సామాజిక బాధ్యత. అందుకే ఈ బిల్లుకు పార్టీలకు అతీతంగా అందరూ ఏకగ్రీవంగా మద్దతివ్వాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను... అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కౌశిక్ రెడ్డి వ్యవహారం ఎథిక్స్ కమిటీకి సిఫారసు

-మొదటిపేజీ తరువాయి

అంతకుముందు, శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ మేరకు సభలో ఒక తీర్మానం ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు, ఆయన బాడీ లాంగ్వేజ్ ఒక సీనియర్ దళిత నేతను అవమానించేలా ఉన్నాయని అధికార కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కడియం శ్రీహరి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సమానమైన స్థాయి ఉన్న నేత అని, అలాంటి వ్యక్తిని సభలో అవమానించడం సరికాదని అన్నారు. ఈ విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ఒక దళిత వ్యతిరేకి అని, దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారని ఆరోపించారు. దళిత స్పీకర్‌ను ఎదుర్కోలేకే కేసీఆర్ సభకు రావడం లేదని, గతంలో డిప్యూటీ సీఎం పదవిని రద్దు చేసి దళిత సమాజాన్ని అవమానించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవితో పాటు అనేక మంది దళిత నేతలకు కీలక పదవులు ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే, ఈ చర్యను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఖండించారు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్ అని ఆయన ఆరోపించారు. కడియం శ్రీహరి ఏ పార్టీకి చెందినవారో చెప్పాలని మాత్రమే కౌశిక్ రెడ్డి అడిగారని, రెవెన్యూ మంత్రిపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి దృష్టి మరల్చేందుకే ప్రభుత్వం ఇలా చేస్తోందని అన్నారు. కాగా, 2024లో బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్‌కు దగ్గరైన 10 మంది ఎమ్మెల్యేలలో కడియం శ్రీహరి ఒకరు కావడం గమనార్హం.

# ఎల్డీఎఫ్, యూడీఎఫ్ దోపిడీ నుంచి మార్పును కోరుతున్న ప్రజలు

-మొదటిపేజీ తరువాయి

కేరళ ప్రభుత్వ రుణభారం రూ.5 లక్షల కోట్లకు పైగా ఉందని, ఈ రుణభారం రెండేళ్లలో మూడింతలైందని మోదీ తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సొమ్ము ప్రజలకే చేరుతోందని, కేరళం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామని చెప్పారు. వికసిత కేరళం తమతోనే సాధ్యమని చెప్పారు. ఎల్డీఎఫ్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ధ్వంసం చేసిందని, ఉద్యోగులకు వేతనాలు ఇచ్చుకునే పరిస్థితి కూడా లేదని అన్నారు. దశాబ్దాలుగా స్వార్థపూరిత రాజకీయాల పార్టీల గుప్పిట్లో కేరళ ప్రజలు చిక్కుకున్నారని, ఒకవైపు ఎల్డీఎఫ్, మరోవైపు యూడీఎఫ్ ఉన్నాయని, ఒకటి అవినీతికి, మరొకటి మెగా అవినీతికి తార్కాణమని విమర్శించారు. కేరళలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎల్డీఎఫ్ ప్రభుత్వంలో జరిగిన అన్ని కుంభకోణాలపై దర్యాప్తు జరిపిస్తామని చెప్పారు. పశ్చిమాసియాలో సంక్షోభ పరిస్థితిపై మోదీ మాట్లాడుతూ, యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అయితే ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలు ప్రమాదకరంగా ఉన్నాయని విమర్శించారు. యుద్ధం ప్రభావాన్ని తగ్గించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ఆయా దేశాలతో నిరంతర సంప్రదింపులు సాగిస్తోందని చెప్పారు. కాగా, 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# తెలంగాణలో ప్రజాస్వామ్యం పై దాడి జరుగుతోంది

-మొదటిపేజీ తరువాయి

20 కుంభకోణాల పై విచారణకు ప్రభుత్వానికి తాము లేఖ రాశామని హరీశ్ రావు గుర్తు చేశారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణాలపై తమ పోరాటం ఆపేదే లేదని బల్లగుద్ది మరీ చెప్పారు హరీశ్ రావు. మంత్రి పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. దీనిలో అవినీతి జరిగినట్లు సభలో సీఎం రేవంత్ అంగీకరించారని గుర్తుచేశారు. మైనింగ్‌లో తప్పు జరిగినట్లు నిండు సభలో సీఎం ఒప్పుకున్నారన్నారు. ఆధారాలతో పాటు మంత్రి పొంగులేటి దొరికిపోయారని పేర్కొన్నారు. అయినా ముఖ్యమంత్రి ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి సమాధానం లేకనే.. సీఎం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. సీఐడీ.. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని దర్యాప్తు సంస్థ అని.. దీని విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావని హరీశ్ రావు అన్నారు. ఈ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అనేక అక్రమ కేసులు బనాయించారని హరీశ్ రావు విమర్శించారు. కౌశిక్‌రెడ్డిపై పగబట్టినట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'దళితులకు సీఎం రేవంత్ చేసిందేంటి?' అని ప్రశ్నించిన ఆయన.. దళిత, గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. సభలో చెప్పలేని రీతిలో సీఎం రేవంత్ మాట్లాడుతున్నారని హరీశ్ చెప్పారు. శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేయాలంటే.. రేవంత్‌పైనే వేయాలన్నారు. ఎథిక్స్ కమిటీ వేయాలంటే.. సీఎంపైనే వేయాలన్నారు. అసెంబ్లీ నడిపే తీరు ఇదేనా అంటూ ముఖ్యమంత్రిని నిలదీశారు. గంటల తరబడి అడిగినా అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

# హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం సలహా

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి సీఎం రేవంత్ రెడ్డి పోవడం లేదని ఆరోపించారు. కల్వకుంట్ల కవిత, కేటీఆర్‌లకు సయోధ్య కుదుర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నరని వ్యంగ్యంగా అన్నారు. హరీశ్ రావును మాత్రమే లక్ష్యంగా చేసుకుని కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరంలో జరిగిన రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరిపితే మొత్తం బండారం బయటపడుతుందనే భయంతోనే అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ అవినీతిపైనే విచారణకు పరిమితం అయ్యారని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో కాళేశ్వరం అంశంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా ఆయన పైవిధంగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటేనన్నారు. హరీశ్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం రేవంత్ సలహా ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంతోపాటు హరీశ్‌పై ఉన్నంత పగ కేటీఆర్‌పై సీఎం రేవంత్‌కు లేదని తెలిపారు. అందుకే ఈ ఫార్ములా రేసులు, డ్రగ్స్, ఫాంహౌస్ కేసులపై సీఎం రేవంత్ మాట్లాడటం లేదని గుర్తు చేశారు. కేటీఆర్‌పై రేవంత్ చాలా ప్రేమ ఒలక పోస్తున్నాడని వ్యంగ్యంగా అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారని జోస్యం చెప్పారు. నూరు శాతం కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటేనని బల్లగుద్ది స్పష్టం చేశారు. కేసీఆర్‌పై ఉన్న కోపం కూడా రేవంత్‌కు పోయిందన్నారు. ఇద్దరి మధ్య డీల్ కుదిరిందని చెప్పారు. అందుకే హరీశ్‌ను మాత్రమే లక్ష్యంగా చేస్తున్నారే తప్ప కేటీఆర్ గురించి మాట్లాడటం లేదని వివరించారు. అందుకే ఆలోచించుకోవాలంటూ హరీశ్‌కు సూచించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటా? కాదా? అనేది ఆయనే తేల్చుకోవాలంటూ హరీశ్‌కు హితవు పలికారు. కాళేశ్వరంపై మాత్రమే సీబీఐ విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నారని పేర్కొన్నారు. మరి మిగతా అవినీతి కేసుల పరిస్థితి ఏమిటి? పోనీ కాళేశ్వరంపై విచారణ జరపాలని భావిస్తే... లక్ష కోట్ల రూపాయలకుపైగా అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డే చెప్పారు కదా? మరి సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డకు సంబంధించి రూ.9 వేల కోట్ల అవినీతిపైనే సీబీఐ విచారణ జరపాలని ఎందుకు పట్టుపడుతున్నట్లు? అంటూ సందేహం వ్యక్తం చేశారు. అందులోనే హరీష్ పాత్ర ఉన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు.బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నామ్ కే వాస్తే సీఎం. పాలన అంతా కేటీఆర్‌దే కదా? అన్నారు. ఆనాడు రేవంత్ రెడ్డిని జైలుకు పంపించిన సంగతి మర్చిపోయారన్నారు. ఆ పౌరుషం, రోషం కూడా పోయింది.. ఎందుకంటే ఇద్దరి మధ్య డీల్ కుదిరింది. ఇకపై కేసీఆర్, కేటీఆర్‌ల అవినీతిపై విచారణ జరిపే అవకాశమే లేదన్నారు. మైన్స్ స్కాం జరిగింది.. విచారణ అంటున్నారు... ఎందుకంటే మీరు పదేళ్లు దోచుకున్నారు.. ఇక మేం దోచుకుంటాం.. నోరు మెదపవద్దని భయపెట్టడానికే ఈ తూతూ మంత్రపు విచారణ అని చెబుతున్నారే తప్ప సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి లేనేలేదని మండిపడ్డారు. డీలిమిటేషన్ చేస్తామని.. 33 శాతం మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పే సరికి సీఎం రేవంత్ రెడ్డిలో డిప్రెషన్ మొదలైందన్నారు. దక్షిణాది, ఉత్తరాది అనే తేడా తమకు ఉండదని చెప్పారు. బీజేపీకి అన్ని ప్రాంతాలు సమానమేనని స్పష్టం చేశారు. ఒక విధానం ప్రకారం ముందుకు వెళతామే తప్ప మరొకటి ఉండదని పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నగదు సమకూరుస్తున్నదే సీఎం రేవంత్ రెడ్డి అని చెప్పారు. ఈ సారి కర్ణాటక నుంచి డీకే శివకుమార్ నగదు పంపడం లేదన్నారు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఏ ఒక్క రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశమే లేదన్నారు. అసోం, బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. తమిళనాడులో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. కేరళలనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సర్వేలన్నీ తమకు అనుకూలంగా ఉన్నాయన్నారు. మొన్న అసోం వెళ్లి వచ్చానన్నారు.

# గృహ కాలనీ నుంచి హాస్టల్ హబ్‌గా మారిన శ్రీరామ నగర్

-పట్టణ ప్రణాళిక విభాగం చేతులు కలిపిందా?
-అక్రమాల డబ్బుతో రాజకీయాల్లోకి ఎంట్రీపై ప్రజల ఆగ్రహం!
-అక్రమ అంతస్తుల మాఫియా అడ్డా
-శేరిలింగంపల్లిని గ్రాసిస్తున్న నిర్మాణ సిండికేట్!

మార్చి 29 తెలంగాణ పత్రిక,

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్‌లోని శ్రీరామ నగర్ కాలనీ ఒకప్పుడు ప్రశాంతమైన గృహ నివాస ప్రాంతం. కానీ ఇప్పుడు? అక్రమ అంతస్తుల మాఫియా కబంధహస్తాల్లో చిక్కుకుని పూర్తిగా చట్టవ్యతిరేక నిర్మాణాలకు కేంద్రంగా మారిపోయింది. నిబంధనలు, అనుమతులు, పట్టణ ప్రణాళిక విధానాలను తుంచివేసి, ఎవరికి ఎంత?" అన్న లావాదేవీలతో సాగుతున్న నిర్మాణ దందా ప్రజల జీవనాన్ని ఛిన్నాభిన్నం చేస్తోంది. స్థానికుల ఆరోపణలు మరింత భయంకరంగా ఉన్నాయి అక్రమ అంతస్తులను వృత్తిగా మార్చుకున్న కొందరు నిర్మాణ సంస్థల యజమానులు, రాజకీయ అండతోనే కాకుండా, అధికార యంత్రాంగాన్నే తమ జేబులో వేసుకున్నట్టుగా వ్యవహరిస్తున్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్ 49, పరిధిలోని పట్టణ ప్రణాళిక విభాగం లోని కొంతమంది అధికారులు, ఫీల్డ్ సిబ్బంది కలిసి అక్రమాలకు కవచంగా నిలుస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లంచం ఉంటే చాలు లేఅవుట్ అవసరం లేదు, అనుమతి అవసరం లేదు, ఎత్తుకు హద్దు లేదు! అన్న విధంగా కాలనీని కాంక్రీట్ అడవిగా మార్చేశారు. గృహ




సముదాయంగా ఉండాల్సిన ఈ ప్రాంతం ఇప్పుడు వర్కింగ్ హాస్టల్స్, కో లివింగ్ డెన్స్‌లుగా మారి, రాత్రింబవళ్లు జన సంచారం, అనుమానాస్పద కార్యకలాపాలతో భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది. ఇంకా సంచలన ఆరోపణ ఈ అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న ఒక కీలక నిర్మాణ సంస్థ యజమాని, భారతదేశంలో అతిపెద్ద పార్టీగా ఉన్న ఒక పార్టీ గుర్తుపై స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నాడనే వార్తలు ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. అక్రమాలతో సంపాదించిన డబ్బుతో రాజకీయాల్లోకి ఎంట్రీ. ఇదేనా ప్రజాస్వామ్యం? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ ప్రజల ఆవేదన ఇక ఆగ్రహంగా మారింది. మా కాలనీని నాశనం చేశారు.కుటుంబాలు వెళ్లిపోతున్నాయి. ఇక్కడ మిగిలింది హాస్టల్ రూములు, అద్దెదారుల రాకపోకలు మాత్రమే! మేము ఇళ్లను అమ్ముకుని వెళ్లిపోవాలా? లేక ఈ అక్రమాల మధ్యే జీవించాలా? అని ప్రశ్నిస్తున్నారు. ఇంకా తీవ్రమైన అంశాలు. పార్కింగ్ సమస్యలతో పాటు రోడ్లు పూర్తిగా మూసుకుపోతున్నాయి నీటి కొరత తీవ్రంగా పెరిగింది మురుగు వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది భద్రత



శూన్యం ఎవరొచ్చినా, ఎవరెళ్లినా లెక్కే లేదు ఇంత జరుగుతున్నా అధికారుల మౌనం ప్రజల్లో మరింత అనుమానాలకు దారితీస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. ఇది సహకారం! అని స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. రాజకీయ అండ, అధికార మద్దతు లేకుండా ఈ స్థాయి అక్రమాలు సాధ్యమా? ప్రజల జీవన హక్కులు ఎవరు కాపాడాలి? స్థానికులు ఒకే డిమాండ్ చేస్తున్నారు అక్రమ నిర్మాణాల మాఫియాపై తక్షణం కఠిన చర్యలు తీసుకోండి.లేకపోతే పెద్ద స్థాయిలో ఉద్యమం తప్పదు! ఇదివరకే పలుమార్లు వర్కింగ్ హాస్టల్స్,ను అనుమతించవద్దు అని వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించాము. అంటూ శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తపరిచారు..

# బిజెపి ప్రభుత్వం కార్మిక రైతాంగ చట్టాలను కాల రాస్తుంది : నిమ్మల వెంకన్న

-వ్యవసాయ కార్మికులపై ,ప్రభుత్వ విధానాలపై పోరాటాలు తప్పవు.

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి మార్చి 29

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు వ్యవసాయ కార్మికులు, చిన్న రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ వద్ద ఆదివారం సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నిమ్మల వెంకన్న మాట్లాడుతూ రైతులు, కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. కనీస వేతనాల అమలులో లోపాలు, ఉపాధి హామీ పథకాలలో మార్పులు, కూలీలకు చెల్లింపుల ఆలస్యం వంటి సమస్యలు పెరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో పని అవకాశాలు తగ్గిపోవడంతో రైతు కుటుంబాలు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరగడం కూడా కూలీలకు పెద్ద దెబ్బగా మారిందని పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వంటి యంత్రాలు విస్తృతంగా వాడడం వలన వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. కార్పొరేట్ వ్యవసాయం పెరుగుతుండటం వల్ల చిన్న, మధ్య తరగతి రైతులు నష్టపోతున్నారని నాయకులు విమర్శించారు. దీంతో రైతులు అప్పులబారిన పడి ఆర్థికంగా కుదేలవుతున్నారని తెలిపారు. ఎరువుల ధరలు , సాగు ఖర్చులు పెరిగి దిగుబడులకు సరైన ధరలు లేకపోవడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం పేరుతో అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు నిజంగా కూలీలకు, చిన్న రైతులకు అందడం లేదని విమర్శించారు.అదనంగా, వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక భద్రతా పథకాలు, పెన్షన్ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆరోగ్యం, విద్య వంటి ప్రాథమిక సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో లేకపోవడం వల్ల వారి జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని తెలిపారు. భూమి పంపిణీ, గృహ వసతి, ఉచిత వైద్యం వంటి హామీలు



కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనాలు పెంచాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, చిన్న రైతులకు రక్షణ కల్పించే విధానాలు తీసుకురావాలని సంఘం డిమాండ్ చేసింది. సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు , గ్రామీణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో పండ్ల పంపిణి

నర్సంపేట మార్చి 29 తెలంగాణ పత్రిక

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పండ్ల పంపిణీ చేశారు.బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధిని చేయడం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆనాడు పేదవాడి ఆకలి తీర్చడానికి అన్న ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయమే తెలుగుదేశం పార్టీ అని రెండు రూపాయలకే కిలో బియ్యం,50 రూపాయలకే హార్స్ పవర్, కూడు గుడ్డ నినాదంతో, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ మహిళలకు ఆస్తిలో హక్కును కల్పిస్తూ ఇలా ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చింది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయంగా ముందుకు నడిపించింది తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి సారి పార్లమెంట్ లో దళితుడిని



స్పీకర్ చేసింది తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రెవెన్యూ అందిస్తున్న హైదరాబాద్ ను తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ, ఇలా ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించింది తెలుగుదేశం పార్టీ ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని వెళ్లిన వారేనని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి



ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీ విని ఎరగని మెజార్టీని ప్రజలు అందించారని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తిగా ఎదుగుతుందని వారు ఆశ భావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కొక్కు జంపయ్య,అల్లాడి వెంకట నారాయణ, నాయిని కుమార్, చల్ల నరేందర్ రెడ్డి,మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పెల్లింగ్ బి పోటీ పరీక్షలో జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు


పాపన్నపేట, ప్రతినిధి మార్చి 29:(తెలంగాణ పత్రిక )

పాపన్నపేట... స్పెల్లింగ్ బి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో విజయం సాధించి ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికైనట్లు శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా వెల్లడించారు.. ఆదివారం నాడు హైదరాబాద్ లోని రామంతాపూర్ లో టీఎస్ గ్రామర్ హైస్కూల్లో విశ్వం ఎడ్యు టెక్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్పెల్లింగ్ బి పోటీ పరీక్షలు నిర్వహించారు... ఈ పరీక్షలలో మెదక్ జిల్లా పాపన్నపేట నుండి శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు నలుగురు పాల్గొన్నారు.. వీరిలో ఫస్ట్ కేటగిరీలో పి. మనోహర్ ప్రథమ బహుమతి .. శ్రేష్టాక్షర ద్వితీయ బహుమతి , అక్షిత్ . కేటగిరి టు లో ద్వితీయ బహుమతి సాధించి.. జాతీయ స్థాయికి ఎంపికయ్యారు... సైపో ద్ధిన్ రేసింగ్ స్టార్ గా విజయం సాధించారు.. వీరి ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయులు దుర్గ.. విలాస్.. జ్యోతిరాజ్ ప్రధాన్.. షీలా.. అనురాధ. అపూర్వ ల ను పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా. కరస్పాండెంట్ నిటలా క్ష్మప్ప ... సుమన్...లు అభినందించారు..



# మహాదేవుని కాటి ప్రతిష్ఠాపన

ముధోల్: 29మార్చి(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లో మహాదేవుని కాటి ప్రతిష్టాపన ఆదివారం వీడిసి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ముందుగా మహాదేవుని కాటిని గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ శివాలయ ఆవరణలో ప్రతిష్టించారు. మహాదేవుని కాటికీ వేద పండితుల మంత్రాల మధ్య బిల్వర్చన,అభిషేకం పూజలను చేశారు. ఈ సందర్భంగా విడిసి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా మహాదేవుని కాటికి శాస్త్రోత్సకంగా పూజలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సోమవారం గ్రామంలోని ప్రధాన నిధుల గుండా మహిళలచే మంగళ హారతులచే ఊరేగింపుగా తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు విట్టల్, ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు రోళ్ల రమేష్, వీడిసి సభ్యులు దశరథ్, వెంకటేష్,పల్లె నాగేష్,నాయకులు పోతన్న యాదవ్,జీవన్,గడ్డం సుభాష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, మార్చి 29.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల కేంద్రంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పినపాక మండల టిడిపి అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా..పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా అనేక పథకాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని నమ్ముకుని చాలామంది కార్యకర్తలు ఉన్నారని, వారి కృషితోనే పార్టీ బలంగా ఉందని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామస్థాయిలో తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలతో మమేకం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నాగేశ్వరరావు గౌడ్, సీనియర్ నాయకులు ఎస్.కె నబి సాహెబ్, రెబ్బల వీర మోహన్ 4వ వార్డు నెంబర్ ( పినపాక పంచాయతీ ), కోడి రెక్కల సత్యం,కూనారపు నూకారావు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

-ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్

ముధోల్:28మార్చి (తెలంగాణ పత్రిక)



మద్యం సేవించి వాహనాలు నడిపి తే కఠిన చర్యలు తప్పవని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు.ఈ సం దర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదా లు సంభవించే అవకాశం ఉందని, అది వాహనదారులతో పాటు ఇతర ప్రయాణికులకు కూడా ప్రమాదకర మని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని పట్టుకు ని శిక్ష విధించడం జరుగుతుందన్నా రు.దీంతో వాహన దారులు మద్యం సేవించి వాహనాల ను నడపరాదని సూచించారు. అదే విధంగా వాహ నా దారులు డ్రైవింగ్ లైసెన్స్ ను కలిగి ఉండి వాహనాలకు సంబంధిం చిన పత్రాలు వెంబడ ఉంచుకోవా లని పేర్కొన్నారు.

## వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల పరీక్షలు

-డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహణ్న
-హాజరైన 12వేలకు పైగా మంది మహిళల్ను

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 29, తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద పరీక్షలు నిర్వహించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలకు అనుగుణంగా డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని 23,375 మంది వయోజన నిరక్షరాస్య మహిళలకు జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామపంచాయతిల్లో అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద మూడు నెలల పాటు పుస్తకాలు అందజేసి, పాఠాలు బోధించారు. బోధన పూర్తి కాగా, జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఆదివారం వయోజన నిరక్షరాస్య మహిళలకు ఐకేపీ అధికారులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. మొత్తం 12,856 మంది పరీక్షలు రాశారు.వయోజన మహిళలు బోధన సద్వినియోగం చేసుకొని.. పరీక్షలకు హాజరయ్యారు.కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 29:(తెలంగాణ పత్రిక)



మనస్థాపంతో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన ఫిరంగి సత్యనారాయణ (50) కల్లు వ్యాపారం చేస్తూ జీవితం సాగిస్తున్నాడు.కాగా వారం రోజుల క్రితం ఈయన పెద్ద కూతురు ఎంగేజ్ మెంట్ జరిగింది.దీంతో త్వరలో పెళ్లి ఉండడంతో పెళ్లికి డబ్బులు లేక అప్పు కోసం ప్రయత్నం చేస్తున్నాడు.అప్పు ఎక్కడ దొరక్కపోవడంతో మనస్థాపం చెందిన అతను శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతకగా ఆదివారం ఉదయం సమయంలో గ్రామ రోడ్డు పక్కన పాడుబడిన రైస్ మిల్లులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని కనిపించాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అధికారుల హామీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 29, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నిలోజిపల్లి గ్రామ బస్టాప్ , పెట్రోల్ బంకు వద్ద వాహనాల వేగం వల్ల రైతులు, కూలీలు మరియు పశువులకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించడానికి అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యపై రైతు ఆవుల లక్ష్మారెడ్డి 'ప్రజావాణి'లో దరఖాస్తు చేయగా, అధికారి అనిల్ కుమార్ గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల పశువులను తోలుకెళ్లేటప్పుడు, కూలీలు రోడ్డు దాటేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు అధికారికి వివరించారు. దీనిపై స్పందించిన అధికారి, త్వరలోనే ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, రైతు ఆవుల లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ మహేందర్, రైతు ఆవుల కిషన్, కూస మధుకర్, గూడ అంజిరెడ్డి, కొనుక్కటి చంద్రయ్య,మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, గూడ రాజు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీ చర్యపై తిరుగుబాటు... సంగమేశ్వర్ కాంగ్రెస్‌కు వీడ్కోలు

పటాన్చెరు నియోజకవర్గం మార్చి 29 తెలంగాణ పత్రిక




పటాన్‌చెరు యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు దేవళ్ల సంగమేశ్వర్ సస్పెన్షన్ వ్యవహారం స్థానిక రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, వివరణకు అవకాశం ఇవ్వకుండా సస్పెండ్ చేయడం కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

పార్టీ కోసం దశాబ్దకాలంగా కష్టపడి పనిచేసిన తనను ఒక్కసారిగా పక్కన పెట్టడం అన్యాయమని సంగమేశ్వర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను చేసిన తప్పులేమిటో కూడా తెలియజేయకుండానే ఈ చర్యకు దిగడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సంగమేశ్వర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపై పార్టీ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. పార్టీ తీరు పట్ల విసుగు చెందిన ఆయన, భవిష్యత్ రాజకీయ ప్రస్థానంపై కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరే అవకాశమున్నట్లు వెల్లడించారు. తనతో పాటు కొంతమంది యువ కార్యకర్తలు కూడా పార్టీ మార్పుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ పరిణామం ముత్తంగి GHMC 265వ డివిజన్‌లో కాంగ్రెస్‌కు ప్రతికూల సంకేతాలుగా భావిస్తున్నారు. ఇప్పటికే బలహీనతలు ఎదుర్కొంటున్న సమయంలో యువ నాయకుడి నిష్క్రమణ పార్టీకి మరింత ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంగమేశ్వర్‌కు సన్నిహితంగా ఉన్న ఎలగరి లావణ్య, శంకర్ ముదిరాజ్ పేర్లు కూడా వినిపించడం గమనార్హం. వీరి తదుపరి రాజకీయ అడుగులపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

## గ్రామ గ్రామాన వయోజన విద్య పరీక్షల నిర్వహణ

-వీణవంక ఏపిఎం సుధాకర్..

వీణవంక,మార్చి29(తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం అన్ని గ్రామాలలో ఆదివారం మహిళా గ్రామీణ సంఘాలు, డిఆర్డిఏ టీ సెర్ప్ ఆధ్వర్యంలో యు ఎల్ ఎల్ ఏ ఎస్ వయోజన విద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. 5432 మంది వయోజన విద్య యూ ఎల్ ఎల్ ఏ ఎస్ అప్ లో నమోదు చేసుకోగా వీరిలో 2652 మంది పరీక్ష వ్రాయుటకు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఏపీఎం సుధాకర్,సీసీ లు ఆనంద్ , ఘనశ్యామ్ , తిరుపతి ,తిరుపతి , పద్మ గ్రామాలలో వివోఏ లు, వయోజన విద్యలో పరీక్షలు రాసిన మహిళలు హాజరయ్యారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం కర్చల్ గ్రామంలో

-పేదవారి కన్నీటి నుండి...
-తెలుగు వారి ఆత్మ గౌరవం నుండి...
-ఎన్టీఆర్ ఆలోచన నుండి పుట్టిందే తెలుగుదేశం పార్టీ
-తెలుగుదేశం పార్టీ ఇది ఒక చరిత్ర....
-ఎవరు చెరిపేయాలనుకున్న... ఎవరు తుడిపేయాలన్నా... ఎవరు కనిపించకుండా చేయాలన్నా..

తెలంగాణ దిన పత్రిక రైకోడ్ మండల్ :-మార్చి 29

తుడిచిపెట్టుకుపోయేది కాదు, కనబడకుండా పోయేది కాదు,చెరిగిపోయేది అంతకన్నా కాదు పేదవాడికి పట్టడం పెట్టి కూడు గుడ్డ నినాదంతో తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయింది తెలుగుదేశం పార్టీ... తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి నిజమైన స్వాతంత్రం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ... ఈరోజు తెలంగాణ లో అత్యధిక రెవెన్యూ అందిస్తున్న హైదరాబాద్ ని తీర్చిదిద్ది తెలుగుదేశం పార్టీ...మద్రాసీల నుండి తెలుగువారిగా గుర్తింపు తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ... గిరిజన ప్రాంతాల్లో ఎక్కడి ఉద్యోగులు అక్కడే ఉండి వారికి సేవలు అందించాలని స్థానికంగా వారు ఉండే వారికి సేవ చేయాలని ఆలోచనతోటి జీవో నెంబర్ 3 తీసుకొచ్చి గిరిజనులకు నిజమైన సేవలు అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ... తెలుగుదేశం పార్టీ చేసిన సంస్కరణలు, అభివృద్ధి, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, బీసీ లకు రాజ్యాధికారం,ఒక ఎస్సీకు మొట్టమొదటి పార్లమెంట్లో స్పీకర్ గా నియమించింది తెలుగుదేశం పార్టీ... తెలుగువారందరికీ గర్వకారణమైన, తెలుగువారి జీవన ప్రవంతిలో భాగమైన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ సందర్భంగా అందోల్ నియోజకవర్గం మండల్ రైకోడ్ గ్రామం కర్చల్ లో జెండా ఎగరేయడం అదేవిధంగా దినోత్సవం...శుభాకాంక్షలు జై తెలుగుదేశం జై ఎన్టీఆర్ జై చంద్రబాబు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి ఎన్ ఎస్ ఎఫ్. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జహీరాబాద్ పార్లమెంట్



కోశాధికారి , గ్రామం మొదటి వార్డు మెంబర్ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి సురేష్ షాహిద్ ఖాన్ అశోక్ రెడ్డి గోపాల్ శ్యామయ్య గోపాల్ ఇతరులు పాల్గొనరు.

## వన దుర్గమ్మ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి: కలెక్టర్

-ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు
-మంజీరా నది తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వన దుర్గామాత ఆలయం
-కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఈవో, అర్చకులు

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 29:(తెలంగాణ పత్రిక)

మంజీరా నది తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయమని, భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వనదుర్గా భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. ఏడుపాయల వనదుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం



దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం అత్యంత గౌరవనీయమైన



మందిరంగా పేర్కొన్నారు. వన దుర్గమ్మ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారికి మోక్కులు చెల్లించుకుంటారన్నారు. వారి వెంట ఈవో వీరేశం, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## సహారా బాధితులకు షరతులు లేకుండా వెంటనే నగదు చెల్లించాలి: సిపిఎం డిమాండ్

-తహసీల్దార్ కార్యాలయం ముందు బాధితుల ధర్నా

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 29, తెలంగాణ పత్రిక

సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన బాధితులందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే వారి సొమ్మును తిరిగి చెల్లించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం (తహసీల్దార్ ఆఫీస్) ముందు సోమవారం బాధితులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ.. అధిక వడ్డీ వస్తుందని, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని ఈ ప్రాంత సామాన్య ప్రజలు తమ కష్టార్జితాన్ని వివిధ పద్ధతులలో సహారాలో పొదుపు చేసుకున్నారని తెలిపారు. 2023 నవంబర్‌లో సంస్థ అధినేత సుబ్రత రాయ్ మరణం తర్వాత కంపెనీ మూతపడడంతో, గడువు ముగిసినప్పటికీ డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదివారం కంపెనీ ఆస్తులను జప్తు చేసి, ఏడాదిలోపు బాధితులకు నగదు చెల్లించాలని ఆదేశించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అనేక నిబంధనలు, కఠిన షరతులు పెడుతూ బాధితులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగి బాధితులు విసిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నిబంధనలు సడలించి బాధితులందరికీ



నగదు అందించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సహారా బాధితులు దుస జనార్ధన్, వాసాల నరసయ్య, ద్యవ విజయ, పాముల సత్తవ్వ, భీమనాదుని ఆంజనేయులు, మ్యాన అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా నగర్‌లో తమిళ సంప్రదాయానికి ప్రతీకగా మారియమ్మన్ మావువిలక్ తిరువిలా

-దుర్గమ్మ పోచమ్మ ఆలయాల్లో మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధల వేడుకలు

రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లి,మార్చి29,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్‌లో దుర్గమ్మ, పోచమ్మ ఆలయాల వార్షిక మారియమ్మన్ మావువిలక్ తిరువిలా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా ఇందిరా నగర్‌లో నివసిస్తున్న తమిళ ప్రజలు తమ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి ఉత్సవ నిర్వాహకులు పూలమాలలు, సాలువలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం పూజారుల ఆధ్వర్యంలో దుర్గమ్మ, పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నారికేళ నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దుర్గామాత, పోచమ్మ దేవతల ఆశీస్సులతో ఇందిరా నగర్ బస్తీ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలి. అమ్మవారి కటాక్షం ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఉత్సవ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పండుగ విశేషాలను వివరించారు. తమిళనాడులో ప్రత్యేకంగా జరుపుకునే మారియమ్మన్ మావువిలక్ తిరువిలా, తెలంగాణలో జరుపుకునే బోనాల పండుగలతో సమానమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగినదని తెలిపారు. మారియమ్మన్ అంటే గ్రామదేవత (పోచమ్మ) మావువిలక్" అంటే పిండితో తయారు చేసే దీపం తిరువిలా అంటే ఉత్సవం అని అర్థమని వివరించారు. ప్రతి సంవత్సరం పాల్గుణం లేదా చైత్రమాసంలో ఈ ఉత్సవాలు నిర్వహించబడతాయని చెప్పారు. ఈ పండుగలో ముఖ్యంగా మహిళలు భక్తిశ్రద్ధలతో తయారు చేసే పిండిదీపాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ఇవే అమ్మవారికి ప్రత్యేక నైవేద్యంగా సమర్పిస్తారు. అదేవిధంగా చైత్రమాసంలో ఉన్న ఎండల తీవ్రత నుంచి రక్షణ కలగాలని కోరుతూ కొంతమంది భక్తులు రాగి పిండితో తయారు చేసిన రాగిజావను నైవేద్యంగా సమర్పించడం ఈ ఉత్సవానికి ప్రత్యేకతగా నిలుస్తుంది. ఉత్సవ ముఖ్య నిర్వాహకులు



మురుగానందన్ మాట్లాడుతూ, ఈ వేడుకలు మూడు రోజుల పాటు ఘనంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రథమ పూజారి వెంకటేష్, ముఖ్య నిర్వాహకులు మురుగానందన్, భరత్, రాజ్‌కుమార్, కృష్ణమూర్తి, గోపి, చిన్న, యాదగిరి, సాయి కుమార్, సిద్ధార్థ, శివప్రసాద్, రాము, విజయ్, సూర్య, నవీన్, విజయ్, చరణ్, ఉమాకాంత్, విజయ్‌కాంత్, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం నేర్పించాలి


-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..
-ఆల్ఫ్రెడ్ నోబెల్ హైస్కూల్లో అలరించిన గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు...
-ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్, ఎస్సై ఆవుల తిరుపతి..

వీణవంక ప్రతినిధి, మార్చి 29( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల్ చల్లూరు గ్రామంలోని ఆల్ఫ్రెడ్ నోబెల్ హైస్కూల్ లో శనివారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు ఘనంగా సాగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సంపత్ రెడ్డి,ఎస్సై ఆవుల తిరుపతి,ఉప సర్పంచ్ పసియొద్దీన్, స్కూల్ డైరెక్టర్, ట్రినిటీ స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ జాన్ థామ్సన్,విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఆరంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో సాంస్కృతిక నృత్యాలు, ఆటపాటలతో గ్రాడ్యుయేషన్ ఉత్సవాలు అంబరానంటిన సంబరాలతో విద్యార్థులు ఉర్రూతలూగించారు. యూకేజీ, ఎల్కేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులకు మార్క్స్ మెమో పట్టా అందజేస్తూ గ్రాడ్యుయేషన్ సేరమని ని పండుగలాగా జరిపారు. అనంతరం సమావేశాలను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. రాబోయే తరాలకు కాబోయే వారసులు చిన్నారులేనని, కాలనగుణంగా విద్యార్థులలో ప్రతిభ అమోఘంగా పెరుగుతుందని, సెల్ఫోన్ కంటే వేగంగా పిల్లల్లో



సాంకేతికత అభివృద్ధి చెందిందని, రానున్న పోటీ ప్రపంచానికి వారదులై నిలువాలన్నారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుని సూచనతో ఉన్నతమైన స్థానాలకు చేరాలని, తల్లిదండ్రుల ఆశయ సాధనకు నిరంతరం పుస్తకాలతో పోటీపడి, పుట్టిన గ్రామానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని, ప్రతి విద్యార్థి ఉన్నత విద్య తో ఉత్తమ స్థానానికి ఎదిగి, ప్రపంచం గర్వించే స్థాయిలో ఉండాలని, విద్యార్థులు ఉత్తమ విలువలతో తల్లిదండ్రుల మాటలను గౌరవిస్తూ, ఉపాధ్యాయుల కనుసన్నలలో విద్యను అర్జిస్తూ, అపారమైన విజ్ఞాన కుసుమంగా విరజిల్లాలని ఆకాంక్షించారు.ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటుగా సంస్కార నేర్పించాలని, ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనించాలని, లేదంటే పిల్లవాడు చెడు అలవాట్లకు బానిస అవకాశం ఉందని,ఇంట్లో మీ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఉపాధ్యాయులకు సహకరించాలని, తల్లిదండ్రుల తర్వాత జీవిత గమ్యాన్ని చూపించేది గురువని,




విద్యార్థులు గురువు పట్ల అమితమైన వినయ విధేయత కలిగి ఉండాలని, తల్లిదండ్రుల పట్ల, అక్క చెల్లెల పట్ల, అన్నదమ్ముల పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండి, ఇంట్లో సత్ప్రవర్తలతో మెలగాలని, మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు, సెల్ ఫోన్ కు దూరంగా ఉండి, చదువు పట్ల ఆసక్తి పెంచుకొని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని, రాబోయే తరాలకు విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని, తల్లిదండ్రులు హర్షించే స్థాయిలో ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమమును భాగంగా విచ్చేసిన అతిథులకు పాఠశాల జ్ఞాపికలను అందజేస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ హెచ్ఎం మనోజ్ కుమార్, ఆల్ఫ్రెడ్ నోబెల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ నిషా,కృషకుమార్, థామ్సన్ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి మనసు గెలుచుకోవడమే ఇప్పపూల మమత -అజయ్ వ్యక్తిత్వం

-ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే ఏకైక నాయకుడు ఇప్పపూల మమత- అజయ్న్
-విభిన్న సేవలు చేస్తూ ఎన్నోసార్లు ప్రజల ప్రశంసలు పొందార్ను

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 29, తెలంగాణ పత్రిక

వచ్చేటప్పుడు ఏమి తీసుకొని రాలేదు పోయేటప్పుడు ఏమి తీసుకొనిపోయేది లేదు అంటు మనం మరణించిన మనం చేసిన మంచి ఎప్పటికీ జనంలో ఉంటుంది అనే నాయకుడు ఇప్పపూల మమత-అజయ్ ప్రజల సంక్షేమమే నా సంక్షేమం అంటూ మన భారతదేశంలో విభిన్న మతాలు, సంస్కృతులు, కులాలు హెచ్చు తగ్గులు ఎన్ని ఉన్నా జన సమూహంలో ఉన్న ప్రజలందరిని సమాన దృష్టితో కుల మత విభేదాలు చూడకుండా 22వ వార్డు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతూ ఇప్పపూల మమత- అజయ్ మంచిపేరుసంపాదించుకున్నారు మొన్నటికి మొన్న వార్డులోని ప్రజలను వీధి కుక్కలు దాడి చేయడంతో



అప్పటికప్పుడు స్పందించి వారిని దగ్గరుండి హాస్పిటల్ లో చేర్చి వారి కి వైద్యం చేయించడంతోపాటు వారికి మనోధైర్యం నింపారు మళ్లీ కుక్కల బెడద లేకుండా దగ్గరుండి వాటిని పట్టించి అడవిలో వదిలేశారు. ఈరోజు ఒక మైనార్టీ తల్లి ఇంటికి కూరగాయలు తీసుకెళ్తూ ఆ బరువు మోయలేక గద్దె పై కూర్చుండడం చూసి అటువైపు వెళుతున్న ఇప్పపూల మమత- అజయ్ చూసి ఒక కొడుకు లాగా తన బండిపై తీసుకువెళ్లి ఇంటి వద్ద దించాడు ఇలా ఇప్పపూల మమత - అజయ్ చేసిన సేవలు ఇలా ఎన్నోఉన్నాయిఅందుకేనేమో 22వ వార్డు ప్రజలు



వరుసగా మూడుసార్లు గెలిపించుకున్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజా క్షేమం కోసం ఇప్పపూల మమత- అజయ్ కృషి చేస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి నాయకుడు మరిన్ని గొప్ప పదవులు పొంది ప్రజల సంక్షేమం కోసం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

# నేను కాదు... మేమంతా బాగుండాలి" -- ఎంపీ రఘునందన్ రావు

పటాన్చెరు నియోజకవర్గం మార్చి 29 తెలంగాణ పత్రిక

"నేను బాగుండాలని కాకుండా మేమంతా బాగుండాలని ఆలోచిస్తూ నైబర్హుడ్ అసోసియేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం" అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాల్గవ వార్షికోత్సవ కార్నివాల్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆటలు, సాంస్కృతిక పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల ఆక్రమణ, స్వచ్ఛత, కాలుష్యం వంటి సమస్యలపై అసోసియేషన్ సభ్యులు కృషి చేయడం అభినందనీయం అన్నారు. "దేశం నాకేం ఇచ్చింది" అనే భావనకు బదులుగా "నేను సమాజానికి ఏమిస్తున్నాను" అనే దృక్పథంతో సభ్యులు ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. గతంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరు కాలేకపోవడం పట్ల చింత వ్యక్తం చేసిన ఆయన, భవిష్యత్తులో చెరువుల స్వచ్ఛత, మొక్కల నాటే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. గత ఏడు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు కొనసాగించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. తెల్లాపూర్‌లో 'కవాచ్ 360'తో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'కవాచ్ 360' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ కవిత తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 1500 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా మ్యాక్స్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ వంటి పలు అంశాల్లో శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. నైబర్హుడ్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు




వచ్చి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం విశేషమన్నారు. వచ్చే వేసవి కాలంలో కూడా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించే ప్రణాళిక ఉందని తెలిపారు. ఈ 'కవాచ్ 360' కార్యక్రమం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తూ, వారి భవిష్యత్తుకు దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమ నిర్వహణలో రాజ్ కుమార్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ లీడ్‌గా, శ్రీకాంత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీడ్‌గా, కవిత కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఢ ఫండ్ రైజింగ్ లీడ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## గ్రంధాలయాలలో పుస్తక పఠనంతో అపారమైన విజ్ఞానాన్ని పొందండి.

-వీణవంక గ్రంథ పాలకురాలు కనకలక్ష్మి..

వీణవంక, మార్చి 29 ( తెలంగాణ పత్రిక) .



కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం వీణవంక గ్రంథాలయంలో జిల్లా కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుల వారి ఆదేశాల మేరకు శాఖ గ్రంథాలయం వీణవంకలో పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి సామాజిక సమన్వయకర్త ఆనంద్, గ్రంథ పాలకురాలు కనకలక్ష్మి సూచనల మేరకు మహిళా సంఘాలలోని వయోజనులకు పఠానశక్తి పెంపొందించే కార్యక్రమంలో భాగంగా పుస్తకాలలోని కథలు, బొమ్మలు, అంకెలు, చదవడం నేర్పించి గ్రంథాలయాల ఉపయోగాల అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ గ్రంథాలయంలో సభ్యత్వ నమోదు చేసుకొని, మీ విద్యాభివృద్ధిని చేసుకుంటూ గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని సమన్వయకర్త ఆనంద్ తెలియజేయగా, ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది వయోజనులు, గ్రంథాలయ సహాయకురాలు పద్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిరుపేద కుటుంబానికి అమ్మ నాన్న ఫౌండేషన్ చేయూత

ముధోల్:29మార్చి(తెలంగాణ పత్రిక)



నిరుపేద కుటుంబానికి అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు ఆర్థిక చేయూతను అందజేశారు. ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన లక్ష్మయ్య కు రెండు కిడ్నీలు చెడిపోయి ఇటీవలే మృతి చెందారు. దీంతో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం. ఆంజనేయులు కుమారుడు సుకుమార్ పుట్టినరోజు సందర్భంగా రూ.5వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి పెద్ద దిక్కు అయినా లక్ష్మయ్య కిడ్నీలు చెడిపోయి మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమన్నారు. కుటుంబానికి అండ కోల్పోయారని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయ రెడ్డి, రాములు, సాయన్న, సుమీద్ కుమార్, ఎల్లన్న సతీష్ ముత్తన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలో ఘనంగా కన్వికేషన్ డే



జహీరాబాద్ ప్రతినిధి మార్చి 29(తెలంగాణ పత్రిక )

డాక్టర్ ఆర్ఎల్ఆర్ పాఠశాలలో ఘనంగా కన్వికేషన్ డే నిర్వహించారు విద్యార్థుల ముఖాల్లో సాధించిన విజయం మరియు గర్వం వెల్లివిరిశాయి అది వారి 'గ్రాడ్యుయేషన్ డే' కావడంతో ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డాక్టర్ రామలింగం లక్ష్మారెడ్డి మరియు ప్రధానోపాధ్యాయురాలు కవిత రెడ్డి మరియు శ్రీ దేవి అధ్యక్షత వహించారు చిన్నారులు తమ పట్టభద్రత వస్త్రాలు టోపీలు ధరించి యూకేజీ విద్యార్థుల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభం కాగా అనంతరం విద్యార్థులు స్వాగత నృత్యం చేశారు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రముఖులకు తల్లిదండ్రులకు మరియు ప్రేక్షకులందరికీ స్వాగతం పలికారు ఆ తర్వాత వేడుకలలో అత్యంత ముఖ్యమైన ఘట్టం వచ్చింది. కేజీ విద్యార్థులు తమ స్నాతకోత్సవం కోసం వేదికపైకి నడిచి వచ్చారు కార్యక్రమ అధ్యక్షులు మరియు ముఖ్య అతిథి చేతుల మీదుగా వారు వేదికపై తమ డిప్లొమా సర్టిఫికెట్లను అందుకున్నారు.

## నేడు ముధోల్ వారపు సంత వేలం పాట

ముధోల్:29మార్చి(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని వారపు సంత (కూరగా యల సంత )వేలంపాటను సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించ డం తో పాటు గ్రామసభ కార్యక్రమం ఉంటుందని గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27సం వత్సరం కాల పరిమితికి కూర గాయల సంతను వేలం పాట ను నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి వేలం పాటలో పాల్గొనే వారు రూ.10 వేల డి పాజిట్ తో పాటు రెండు చెక్కులను జత చేయాలన్నారు. తదనంతరం వేలం పాట పాడిన వారు 50 శాతం డబ్బులు చె ల్లించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగలవారు స ద్వినియోగం చేసుకోవాలని ఆ యన కోరారు.

## ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి జరిగే కుల గణనతో పాటు బీసీ కులగననా చేయాలి

-బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు.....కనకాల శ్యామ్ కురుమ




మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 29:(తెలంగాణ పత్రిక):-

కొన్ని దశాబ్దాలుగా బీసీ సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా,కేంద్ర ప్రభుత్వం ఈసారీ జరిగే జాతీయ జనగణలో సమగ్ర కులగణన చేపడుతామని నిర్ణయించడం అభినందనీయమని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండు దఫాలుగా జరుపుతున్న జనగణనలో మొదటి దపా జరిగే కుటుంబాల లెక్కింపులో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలను లెక్కిస్తు, బీసీ కుటుంబాలను మాత్రం ఎందుకు లెక్కించడం లేదని శ్యామ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కుటుంబాలను కూడా లెక్కిస్తేనే భవిష్యత్తులో బీసీ సమగ్ర కులగణన డేటా సంపూర్ణంగా మొదటిసారిగా అధికారికంగా అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. కుక్కలను బర్రెలను మిగతా అన్ని జంతువులను లెక్కిస్తున్న ప్రభుత్వం బీసీలను ఎందుకు లెక్కించడం లేదన్నారు. ఏప్రిల్ ఒకటి, 2026 రోజున ప్రారంభమయ్యే కుటుంబాల లెక్కింపు కోసం జరిగే 33కాలంలో తోపాటు 34వ కాలంగా ఓబీసీ కుటుంబాలను కూడా చేర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ యువజన పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్, బీసీ యువజన నాయకులు మందుల విజయ్ కుమార్ కురుమ, ఆదే యాదగిరి కురుమ, గణం శివ, కుందే మహేష్, బర్ల సురేష్, కుందే సందీప్, కుందే శివకుమార్, నరేష్, మహేష్, జశ్వంత్, ఈశ్వర్ సాయి అశోక్, కృష్ణ, శ్రీకాంత్, సాయి, నర్రి నరేష్, గణం సతీష్, గనం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్' కార్యక్రమంను వీక్షించిన బిజెపి నాయకులు






**నర్సంపేట మార్చి 29 తెలంగాణ పత్రిక**

నర్సంపేట పట్టణంలోని సర్వాపురం 179వ బూత్ లో మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం రోజు ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 29, 2026న ప్రసారం చేసిన 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో, దేశ ప్రజల విజయాలు, సామాజిక మార్పు నవభారత ఆశలపై తన ఆలోచనలను పంచుకున్నారు. ఈ నెలవారీ రేడియో కార్యక్రమం, యువత, రైతులు, మహిళల స్ఫూర్తిదాయక కథనాలను హైలైట్ చేస్తూ, సమష్టి కృషితో సాధించగల అభివృద్ధిని నొక్కి చెప్పరు . 132వ ఎపిసోడ్ యొక్క ముఖ్యాంశాలు: సామాజిక స్ఫూర్తి: దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజల విజయ గాథలు, కష్టపడి పైకొచ్చిన వారి కథలను ప్రధాని పంచుకున్నారు. ప్రజా భాగస్వామ్యం: పౌరుల నుండి సేకరించిన సూచనలు, ప్రశ్నలకు ఆయన ఈ వేదిక ద్వారా సమాధానాలిస్తూ, ప్రజాస్వామ్య బలోపేతంలో వారి పాత్రను అభినందించారు. నిర్మాణాత్మక మార్పు: నవభారత నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం, యువత యొక్క ఆవిష్కరణలు, మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన వారిలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జూలూరు మనీష్ గౌడ్ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ పోనుగోటి రవీంద్ర చారి, పొదిళ్ల రాంచందర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ సంస్కారీ స్కూల్ ప్రారంభించిన మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 29,(తెలంగాణ పత్రిక)**



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ సంస్కారీ స్కూల్ ను ఆదివారం మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో సరికొత్త టెక్నాలజీని ఉపయోగిస్తూ పిల్లలకు అర్థమయ్యే విధానంలోనే విద్యాభోదనలు చెప్తూ,వారిని ఉన్నత స్థితిలో తీర్చిదిద్దడం లిటిల్ సంస్కరి స్కూల్ యాజమాన్యం గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## వంద శాతం అక్షరాస్యత కోసమే ఉల్లాస్ పథకం

**ముధోల్: 29మార్చి(తెలంగాణ పత్రిక)**



వంద శాతం అక్షరాస్యత కోసమే ఉల్లాస్ పథకమని విట్టోలి సర్పంచ్ కాలేవార్ రుచిత -దిగంబర్ అన్నారు. ఆదివారం మండలంలోని విట్టోలి ప్రభుత్వ పాఠశాలలో సర్పం చ్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యులకు పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉల్లాస్ పథకం ద్వారా చదువురాని నిర్లక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడం లక్ష్యమన్నారు. ఈ పథకంలో 15 ఏళ్ల నుండి 60 ఏళ్ల వరకు ఉన్నవారు చదువుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పరీక్షకు 38 మంది నిరక్షరాస్యులు హాజరయ్యారన్నారు. త్వరలో పరీక్ష ఫలితాలను వస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాజ్, వివో ఏ దేవేందర్, వివో ఉపాధ్యక్షురాలు సుశీల బాయి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు దంపతులకు బట్టలు అందజేత





**కామారెడ్డి, మార్చి 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంసంగమేశ్వర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సాకలి నరసవ్వ ఆదివారం నూతన గృహప్రవేశం చేయడం జరిగింది వారికి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరఫున నూతన వస్త్రాలు అందివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లె రామస్వామి గౌడ్ గ్రామ అధ్యక్షులు నాయిని ప్రభాకర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు నీల నర్సింలు సదుగు సిద్ధరాములు శీల అశోక్ బట్టసేనాపతి బట్ట గంగయ్య చాకలి రాము నీల పోషవ్వ బట్ట స్వామి బట్ట చంద్రబాబు సదుగు ముత్తయ్య , బట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్న రైతులు

**-వరి కొనుగోలులో రోజుకొక విధంగా ఇష్టాను రాజ్యంగా కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్స్**

**మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 29:(తెలంగాణ పత్రిక):-.**



ఆరు కాలలు శ్రమించి పండించిన రైతుల వరి పంట కొనుగోలులో మిల్లర్లు రోజుకో విధానం పాటించడం వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నాడు రైతు సంఘం నాయకులు పట్టణంలోని అనేక రైస్ మిల్లు కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత 20రోజులుగా వరి ధాన్యాన్ని మిల్లర్లు 2730 రూపాయలకు పైగా కొనుగోలు చేశారని ఉన్నట్టుండి ఒకేసారిగా 100 నుండి 150 రూపాయలు వరకు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఇది రైతాంగానికి తీవ్ర నష్టపరిచేదని అన్నారు. సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు కింద వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని మిల్లులకు వరి ధాన్యం అధికంగా రావడంతో ధర తగ్గించారని వారు అన్నారు. దీనికి తోడుగా పచ్చ గింజలు తాలు కనబడగానే తాము ధాన్యం కొనుగోలు చేయమని పేచి చెప్పడం వల్ల రైతులు నిరాశ పడుతున్నారని వారన్నారు. ఈ పర్యాయం విత్తనాలు దగ్గర నుండి పొలాలు కోసే వరకు అనేక ఇబ్బందులు రైతుల ఎదుర్కొన్నారని ముఖ్యంగా యూరియా యాప్ ను పెట్టడం వల్ల యూరియా అంధక దిగుబడి తగ్గిందని వారు తెలిపారు. ఈ విషయాలన్నిటిని మిల్లర్లు అర్థం చేసుకొని రైతాంగానికి సహకరించాలని కోరారు..ధాన్యం క్వింటాకు 3000 రూపాయలు చొప్పున కొనుగోలు చేసిన రైతుకు గిట్టుబాటు ధర రావటం లేదన్నారు. ఇది ఇలా ఉండగా కౌలు రైతుల పరిస్థితి మరింత ఘోరంగా ఉందని, ధాన్యం కొనుగోలు విషయంపై ప్రభుత్వం నిఘా పెంచాలని వారు కోరారు. లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రైతాంగం సైతం అమ్మకాలపై తొందరపడకుండా వరి గింజలు ఎండేంతవరకు ఓపిక పట్టాలని వారు కోరారు. ఆయనతో పాటు రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు

**-జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ**

**నర్సంపేట మార్చి 29 తెలంగాణ పత్రిక**



దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీకి చెందిన 44 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు అత్యాచార లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని పేర్కొన్నారు ..జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ , తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు ఆదివారం నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ మహిళలు అంటే గౌరవం లేని పార్టీ బిజెపి పార్టీ అన్ని అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకవైపు మహిళలకు గౌరవం ఇవ్వాలని మాట్లాడుతుంటే దేశంలో మహిళలకు రక్షణ కరువవుతుందన్నారు, మహిళలపైన జరుగుతున్న అరాచకాల మీద మాత్రం పెదవి విప్పని మహిళా మంత్రులు బేటి బచావో, బేటి పడావో, కార్యక్రమం ప్రారంభించినప్పుడు 100 కోట్ల పైన ప్రకటనలకు ఖర్చు చేశారని అన్నారు దేశంలో ఆడబిడ్డలకు అన్యాయం జరిగినప్పుడు, ఆడబిడ్డలపై దాడులు జరుగుతుంటే చూస్తూ నోరు విప్పని బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఆర్గనైజర్ సెక్రటరీ కోతి మమత, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెండి సక్కుబాయి, చెన్నారావుపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ, దుగ్గొండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బుర్రి సునీత, సంగెం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య, నర్సంపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సురం సాంబలక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్ర మాలతి, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవినేని జ్యోతి, గద్ద జ్యోతి, కల్పన, నల్ల శాంత, ఎండి హసీనా, తదితరులు పాల్గొన్నారు..

# రామగుండంలో కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం









**-కరాటే ద్వార శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం పెరుగుతుంది - రంగు మల్లికార్జున గౌడ్.**

**గోదావరిఖని,మార్చి 29(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).**

గోదావరిఖని రామగుండం ప్రాంతంలో కరాటే విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమంగా భాగంగా విక్టరీ షోటోకన్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బెల్టుల ప్రదానోత్సవం నిర్వహించారు. రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖని ప్రాంతాలకు చెందిన సుమారు 160 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉదయం నుంచే నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. క్రమశిక్షణ, సాధన, నైపుణ్యాలను పరిశీలించి అర్హత సాధించిన విద్యార్థులకు తగిన స్థాయి బెల్టులను నిర్ణయించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి బెల్టులు, ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విక్టరీ షోటోకన్ కరాటే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ముఖ్య పరీక్షాధికారి రంగు మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ, కరాటే ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం కూడా పెరుగుతుందని తెలిపారు. చిన్నారులు క్రమశిక్షణతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీఎస్‌కేఏఐ అధ్యక్షుడు కోమాకుల సదాశివుడు, కరాటే భారత సంస్థ రాష్ట్ర కార్యదర్శి మల్యాల రామస్వామి, 30వ డివిజన్ కార్పొరేటర్ అసిఫ్ పాషా, 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపల్లి విజయ మల్లేష్, 32వ డివిజన్ కార్పొరేటర్ మమతా కుమారస్వామి హాజరై విద్యార్థులను అభినందించారు. అలాగే ఎన్టీపీసీ పోలీసు ఉపాధికారి ఉదయ్, ప్రత్యేక శాఖ ఉపాధికారి రామకృష్ణ, వైద్యులు గోపికాంత్, నిర్మాణ రంగానికి చెందిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు. కరాటే గురువులు ఒడ్డేపల్లి సురేష్, బోయపోతు రాము, ముక్కెర చంద్రశేఖర్, చెట్టి రమేష్, ఓర్సు లక్ష్మణ్, ఒడ్డేపల్లి నవీనా కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన జడ రాములు యాదవ్**

**మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 29(తెలంగాణ పత్రిక):-**



మాడ్గులపల్లి మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు షేక్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి జానీమియా లు విచ్చేసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు తో పాటుగా రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడం మహిళలకు ఆస్తిలో సమానపు హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టడం అన్ని వర్గాలకు చట్టసభలకు వెళ్లేందుకు అవకాశాలు కల్పించడం లాంటి విప్లవత్వమైనటువంటి మార్పులకు శ్రీకారం చుట్టినటువంటి పార్టీ తెలుగుదేశం ఎన్టీఆర్ అని కొనియాడారు. నేటితరం యువత రాజకీయాల్లోకి రావాలని ఎన్టీఆర్ ఆశ స్ఫూర్తి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఒక విప్లవత్మక మలుపు తీసుకొచ్చిన పార్టీ సంచనాలకు సంక్షోభావాలను చావు చూసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. తెలుగువాడి ఆత్మగౌరవం అనే నినాదంతో మహానటుడు నందమూరి తారక రామారావు 1982లో స్థాపించిన ఈ పార్టీ అప్పటి రాజకీయ వ్యవస్థను సవాలు చేసింది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆదిపత్యానికి ప్రత్యామ్నాయంగా ప్రజలు ముందుకు వచ్చింది. ఒక ఏడాది కాలంలోపే 1983లోని అధికారంలోకి రావడం టిడిపి చరిత్రలోనే కాక దేశ రాజకీయాల్లో కూడా ఒక మైలురాయి తెలుగు రాజకీయాల్లో ఒక విప్లవ శక్తిగా అవతరించిన పార్టీ టిడిపి ముద్ర వేసుకుంది ప్రజా నమ్మకం ఆత్మగౌరవం అభివృద్ధి ఈ మూడు సూత్రాలతో తన ప్రయాణాన్ని నిర్మించి ఉంది 1982లో నందమూరి తారక రామారావు వేసిన ఈ విత్తనం నేడు ఒక విశాల వృక్షంగా ఎదిగి మళ్లీ అధికారాన్ని అందుకుంది. తెలుగువాడి ఆత్మగౌరవం అనే నినాదంతో ఎన్టీఆర్ ప్రజల్లో జ్వాలా రగిలించారు 1983 లోనే అధికారం దూసుకెళ్లిన టిడిపి 1984లో సంక్షోభం ఎదురైన కుదుపులు పార్టీని కదిలించిన ప్రజలు తీర్పు టిడిపిని తిరిగి సింహాసనంపై కూర్చోబెట్టింది. ప్రజలే మా బలం వారి విశ్వాసమే మా విజయం నారా చంద్రబాబు నాయుడు తెలుగు వాడి గౌరవం కోసం ఈ పార్టీ పుట్టింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు మామిడి నాగయ్య, మండల పార్టీ కార్యదర్శి బంటు అంజయ్య, గ్రామస్తులు పిట్టల అనిల్, వేముల కాశయ్య, వల్లపు దాస్ వెంకన్న, వెంకట్రెడ్డి, షేక్ రహీం, మక్బూల్ మక్తుమ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

## అమ్మకు అక్షరమాల పేరుతో మహిళా సంఘల సభ్యులకు అక్షరాసులుగా తీర్చిదిద్దే కార్యక్రమం

**-ఏపీఎం భాస్కర్ ఆధ్వర్యంలో..**

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 29.

కోటగిరి ఉమ్మడి మండలంలోని పోతంగల్ వివో సంఘం భవనంతో పాటు వివిధ గ్రామాలలో నిర్వహించిన అమ్మకు అక్షరమాల అనే పేరుతో మహిళా సంఘాల సభ్యులకు అక్షరాసుల తీర్చిదిద్దే కార్యక్రమం ఏపీఎం భాస్కర్ మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు నిర్వహించారు. మొదటి విడతగా ఉమ్మడి మండలంలో కోటగిరి ఎత్తోండ ఏక్లాస్ పూర్ కొత్తపల్లి లింగాపూర్ రాంపూర్ సుద్దులం వల్భాపూర్ యాదగర్పూర్ హంగర్గ ఫారం కల్లూరు కోడిచర్ల పోతంగల్ సోంపుర్ జల్లాపల్లి గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మొత్తం ఉమ్మడి మండలాల వివిధ గ్రామాల డ్వాక్రా మహిళా సభ్యులు 1367 మంది హాజరుకాగా 1227 మంది మహిళలకు అక్షర వికాసం అనే పుస్తకం సహాయంతో తెలుగు రాయడం చదవడం అంకెలను గుర్తించడం అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఏపిఎం భాస్కర్ తెలిపారు. నేటి కార్యక్రమంలో 55 శాంతం మంది సభ్యులకు ప్రశ్న పత్రం ఇస్తూ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఏపిఎం



భాస్కర్ వివిధ గ్రామాల సర్పంచులు ఐకెపి సిసిలు డ్వాక్రా మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో కీలకం



**-మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 29:(తెలంగాణ పత్రిక):-

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి సంకల్పంతో, వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎన్ఎస్పి క్యాంప్‌లో ఘనంగా నిర్వహించిన శ్రీ మహాలక్ష్మి యాగం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆధ్యాత్మిక చైతన్యం పెరిగినప్పుడే సమాజంలో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.



మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం తన లక్ష్యమని, ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇలాంటి యాగాలు రాష్ట్రానికి శాంతి, సమృద్ధి తీసుకురావాలని కోరుకుంటూ నిర్వాహకులను ఆయన అభినందించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమములో యాగ మహోత్సవ కమిటి చైర్మన్ బండారు కుశలయ్య, కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, ఆయిల్ శ్రీనివాస్, రేపాల పురుషోత్తం రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రికప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మార్చి 29

బోధన్ పట్టణంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గడ్డమీద, హైదరాబాద్ నడిబొడ్డున పుట్టిన తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటితో తన 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని గర్వంగా జరుపుకుంటోందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోధన్ తెలుగుదేశం పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు జాతి అభ్యున్నతి కోసం మహోన్నత ఆశయాలతో స్థాపించబడిన పార్టీ, ప్రతి కష్టంలో, ప్రతి సంతోషంలో, ప్రతి అభివృద్ధి దశలో ప్రజలకు అండగా నిలిచిన ఏకైక జెండా తెలుగుదేశం పార్టీ జెండానే అని పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీని ఆదరిస్తున్న ప్రజలకు, పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత, విద్యార్థులు ముందుకు వచ్చి పార్టీ ఆశయాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట గోపాల్ రెడ్డి, పావులూరి వెంకటేశ్వరరావు,



బాలగంగాధర్ రావు, బదూరి కృష్ణారెడ్డి, సచిన్ పటేల్, రావెళ్ల శ్రీనివాస్, సురాభతుని శ్రీనివాసరావు, నాగులపల్లి రమేష్ బాబు, తన్నీరు సుబ్బారావు, కందిమల్ల శ్రీనివాసరావు, రంగారావు, పావులూరి సుబ్బారావు, ప్రసాద్, సురాబత్తుని ఆంజనేయులు, అర్జున్ రావు, ఉప్పలపాటి మోహనరావు, వెంకటేశ్వరరావు, చల్లా శ్రీనివాసరావు, సుధాకర్ మేస్త్రి మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేనోడిపోయాను ఓ ఉపాధ్యా యుడి ఆవేదన

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్యుల**

కామారెడ్డి ,మార్చి 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నేను మాస్టారుగా ఓడిపో యాను. మరి నా సబ్జెక్టులో సగం మంది తప్పితే నేను ఓడిపోయినట్లేగా.సంవత్సరంలో నేను చాలా సార్లు ఓడిపో యాను.మొదటి వారమే ఓ టీచర్ గారు వాడేమిటండి ఎటూ చూడకుండా నా వైపే చూస్తున్నాడు, బోర్డు వంకా పుస్తకం వంకా కూడా చూడ డు, వాడలాచూస్తుంటే చిరా కుగా ఉందంటే, వాడిని ఏమీ మార్చలేక ఓడిపోయాను. పదవ తరగతికి వచ్చినా తెలు గు చదవడం రాకపోతే, వాడి కి అప్పుడు నేర్పే ఓర్పు లేక ఓడిపోయాను. 'ఒక్క ప్రశ్న చదువుకు రండి' అంటే సగం మంది సమాధానం చెప్పకపో తే, నాలుగు లైన్ల సమాధానం నాలుగు సార్లు చెప్పి మరుస టి రోజు చెప్పమంటే సగం మంది చెప్పక నేను ఓడిపోయాను. కొందరు బడి మధ్యలోనే బడిలో ఉండకుండా ఎవరికీ చెప్పకుండా వెళుతుంటే, వా రిని చాలా సార్లు ఆపి మంద లించానని వారి తల్లిదండ్రులు ఒకరిద్దరు వచ్చి నన్ను బెదిరిస్తుం టే ఓడిపోయాను.బాగా గోలచేస్తూ బడిలో ఫ్యాన్లు, స్విచ్లు, బల్లలు పాడు చేస్తు న్నవారిని మందలించానని రాత్రులు బండ్లపై వేగంగా నా ఇంటిముందు బూతులు తిడుతూ వెళు తుంటే పోలీస్ కంప్లైంట్ ఇస్తే పిల్లలు ఇబ్బం దిపడతారని నేనోడిపోయాను. పెద్దమనుషులకు చెప్పి వారి తల్లిదండ్రులకు చెప్పిద్దా మం టే, కులాలగొడవలుగా మా రుతుంది, మీ గురించి వింటు న్నాము క్రమశిక్షణ కోసం కృషి చేస్తున్నారు మంచిదే, మీరు ఇబ్బందులు పడకుండా వది లేయండి వారే అనుభవిస్తారనే సమాధానం తో నేనోడిపోయాను. ఉపాధ్యాయులందరూ మంచి మాటలు చెబుతున్నా, చివరి రెండు నెలలు బడి బయట, గుళ్ళల్లో, పొదల్లో బాలబాలికలు ఉన్నారంటే, వారికి మంచి బుద్ధి నేర్పలేక నేనోడిపోయాను. బాలికల తల్లిదండ్రులకు ఈ విషయం చెబితే బడి మానిపిస్తారని దడిచి ఓడిపోయాను.చివరి 4 నెలలలో విజిట్స్ గోలతో నేను, నా పిల్లలు నోట్సులు రాసుకునే హడావుడే గాని పిల్లల గురించి ఇదివరకులా పట్టించుకోలేదని గుర్తుకు వచ్చి నేను ఓడిపోయాను. బడికి రావడం పిల్లాడి హక్కు అని నాకు తెలిసినా దానిని అధికారుల హూంకరింపుతో నాకు నేను దడిచి, వారిని బూట్లు లేవని యూనిఫారం లేదని ఇంటికి పంపిన నేరానికి నేను ఓడిపోయాను. పిల్లలు. పెళ్లిళ్లు పండగలంటూ తక్కు వ మంది హాజరైనా, ఆరోజు కూడా సిలబస్ అవ్వలేదని పాఠాలు చెప్పి నేనోడిపోయాను. నిర్భయంగా బడికి వచ్చి పిల్ల లకు ఏమి చెప్పాలి ఎలా చెప్పా లి అనే ఆలోచనల్లో ఉండేవా డిని, అలా కాకుండా భయం భయంగా బడిలో గడుపుతూ నేనోడిపోయాను. జీతాలగురిం చి, పని విధానంగురించిఅనేక మచ్చులు ఉన్న అధికారులు, రాజకీయ నాయకులు విమర్శి స్తుంటే మనసు నొచ్చుకొని నేనోడిపోయాను. 30 ఏళ్ల క్రితం ఇంగ్లీషు, తెలుగు చదవ డం వ్రాయడం, లెక్కలలో చతుర్విధ ప్రక్రియలు ఉంటే ఐదవ తరగతి బాగుందనే వారు. ఇప్పుడు అధికమైన ఇంగ్లీషు అంటూ ఏమీ రాని స్థితిలో ఉన్న పిల్లల్ని చూసి నేనోడిపోయాను. పరీక్షలైన తెల్లారే ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వ మంటే, పరీక్షల విధానం గురించి తెలియకుండా ఆదే శాలు ఇచ్చే అధికారులను తలచుకొని నేనోడిపోయాను. ఊరిలో ఉన్న పిల్లల్లో శ్రద్ధ ఉ న్నతల్లిదండ్రులుఎక్కువమంది కాన్వెంట్లకు పంపుతుంటే, నా వద్ద ఉన్న పిల్లల తల్లిదం డ్రులలో 10 శాతమే తమ పి ల్లల గురించి శ్రద్ధగా ఉంటారని గమనించి, మిగిలిన పిల్లల స్థితి గురించి తలచుకొని నేను ఓడిపోయాను. పిల్లల బూతు లలో నీ యమ్మ అనేది చిన్న బూతుఅనీ,పలకరింపులలోనూ అవే వాడుతున్నారని చెప్పటానికి నేను ఓడిపోయా ను.నెలల తరబడి పిల్లలు ఊరికి వెళ్లి బడికి రాకపోవడం చూసి నేను ఓడిపోతున్నాను. నాతో పాటు మిగిలిన ఉపాధ్యాయులు భోదనేతర పనులు ఎక్కువ అవడంతో తరగతులకు పూర్తిగా న్యాయం చేయలేక పోవడం చూసి ఓడిపోతున్నాను. మొదటి పిరియడ్ లోనే రకరకాల యాప్లతో విసిగిపోతూ హాజ రులో భోజనం తినడం, గుడ్లు తినటం వంటి రకరకాల విషయాలతోనూ, నెట్వర్క్ సమస్యతో విసుగుదల వచ్చి నేనుఓడిపోతున్నాను. చివరిగా నాకు నేను ఇన్నిసార్లు ఓడిపోతుంటే పిల్లలకు జరగదా అన్యాయం. సగం మంది తప్పడం ఇందుకేనా. ఇది నిజమేనా?పరీక్షల్లో మావాడు ఎట్లా అన్న పాస్ కావాలి అని అక్రమ పద్ధతులు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, ఫలితాల పేరుతో ఉన్నత అధికారులు ఇచ్చే తాఖీదు లకు బయ పడి తప్పు అని తెలిసిన మౌనంగా ఉండి పోవడం తో వాసి కన్న రాశి ముఖ్యం క్వాలిటీ కన్నా క్వాంటిటీ ఎక్కువైనప్పుడు నాణ్యత కన్నా మార్కులు ప్రమాణం అయినప్పుడు నోట మాటరాకకాలంతోఓడిపోయిన ప్పుడు ఓడిపోయాను.మత్తు సిగరెట్లు గంజాయి ఒక ఫ్యాషన్ గా మరి రేపు కళ్ళముందే పిల్లలు భవిష్యత్తు పేకమేడల్లా కుప్ప కూలిపోతే కళ్ళ వెంబడి అశ్రు వుల తో ఆవేదన తో నేను మొగబోయి ఓడిపోయాను.

## సకాలంలో రక్తాన్ని అందజేయడం అభినందనీయం

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

కామారెడ్డి,మార్చి 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మీ (38) కి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో విశాల్ రెడ్డి సహకారంతో రక్తాన్ని కాలంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తనిధి కేంద్రాలలో రక్త కొరత ఏర్పడడం జరిగిందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని యువత మానవత దృక్పథంతో రక్తదానానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతగా నిలిచిన విశాల్ రెడ్డికి,సహకరించిన సాయి కృష్ణకు అభినందనలు తెలిపారు.

# అమ్మకు అక్షర మాల పరీక్ష

**-అమ్మకు అక్షర మాల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (యుఎల్ఎల్ఏఎస్) లో నారీమణులకు వ్రాత పరీక్ష నిర్వహించిన మెప్మా సిఓ శమంత, కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు.**



గోదావరిఖని మార్చి 29(తెలంగాణ పత్రిక ప్రతినిధి )

గోదావరిఖని రామగుండం మున్సిపల్ పరిధిలో స్థానిక 56 డివిజన్ లో మహిళా భవనంలో మున్సిపల్ మెప్మా సిఓ శమంత ఆధ్వర్యంలో పట్టణ పేదరిక నిర్మూలన కోసం అమ్మకు అక్షర మాల పరీక్ష రాయించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మున్సిపల్ మేయర్ మహంకాళి స్వామి మున్సిపల్ స్థానిక సంస్థల కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ ఆదేశాల మేరకు స్థానిక కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు గారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (అమ్మకు అక్షర మాల) పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మహిళా మణులకు మెప్మా సిఓ శమంతకమాణి ఆర్ పి సహిదా పవిత్ర సంయుక్త తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 29



సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### అమ్మకు అక్షరాల మాల ఉల్లాస్ జిల్లా వ్యాప్తంగా విజయవంతం

కామారెడ్డి, మార్చి 29 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



"అమ్మకు అక్షరమాల ఉల్లాస్" కార్యక్రమంలో భాగంగా కామారెడ్డిజిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ పరీక్షలకు మొత్తం 16,331 మంది అభ్యాసకులు నమోదు చేసుకోగా, వారిలో గణనీయమైన సంఖ్యలో అభ్యాసకులు హాజరై పరీక్షలు రాశారు. పరీక్షల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 526 మంది డి ఆర్ డి ఏ, సర్పిబ్బందిని ఇన్విజిలేటర్లుగా నియమించారు. పరీక్షా కేంద్రాలలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అభ్యాసకులకు అనుకూలమైన వాతావరణం కల్పించారు. ఈ పరీక్షలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీ సురేందర్ గారు, అదనపు ప్రాజెక్ట్ అధికారి శ్రీమతి విజయ లక్ష్మి , డీపీఎంలు, జిల్లా వయోజన విద్యా ప్రాజెక్ట్ అధికారి, జిల్లాలోని ఏపీఎంలు, ఎంఈఓలు మరియు DRDA - SERP సిబ్బంది పర్యవేక్షించారు. వారు పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణను సమీక్షించారు. అధికారులు పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సిబ్బంది కృషిని అభినందించారు. వయోజనులలో అక్షరాస్యత పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


## బోధన్ దళారులపై ఉక్కు పాదం ఏసీపీ శ్రీనివాస్ హెచ్చరిక

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. మార్చి 29.



బోధన్ డివిజన్లో ని వరి కోతల ప్రారంభమైన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారు. వరి కోతలు ప్రారంభమైనప్పటికీ పండించిన రైతులకు కష్టాలు తప్ప లేదు. పంట పండించిన ఉత్పత్తులను సకాలంలో విక్రయిద్దామంటే కష్టాలు తప్పడం లేదు దాన్యం దళారులు తక్కువ ధరకు వరి కొనుగోలు చేసి రైతులకు నిలువుగా ముగిస్తున్నారు క్వింటాకు రూపాయలు 1950 దళారు చెల్లించి తేమ పేరుతో తరుగును అదనంగా దోచుకుంటూ రైతులను ముంచుతున్నారు.

## అన్న ప్రసాద వితరణ ప్రారంభించిన...మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్





మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 29:(తెలంగాణ పత్రిక):-

శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్థానిక సీతారాంపురం నందు ఈరోజు స్వామివారికి పట్టాభిశేఖం నిర్వహించి, కీర్తిశేషులు తెడ్ల లక్ష్మయ్య సునందల జ్ఞాపకార్ధం వారి కుమారులు తెడ్ల జవహర్ బాబు, శ్రీకాంత్ ల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ వారు మాట్లాడుతూ ఇదే బజారు ఆడబిడ్డగా ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందని, ఇటువంటి దైవ కార్యకలాపాలు ఎప్పుడు నిర్వహించిన నేను తప్పకుండా వచ్చేస్తానని నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని గుడిపాటి శిరీష నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పందిరి అనిత, మలగం రమేష్, పట్టణ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాసోజుల రామ్మూర్తి కుటుంబానికి హార్దిక సహాయం అందజేసిన

-మాజీ సర్పంచ్ పాండవుల సురేందర్



నర్సంపేట/దుగ్గొండి/ మార్చి 29 తెలంగాణ పత్రిక

గత కొన్ని రోజుల క్రితం మరణించిన కాసోజుల రామ్మూర్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ పాండవుల సురేందర్ . వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలు 100. క్వింట బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బి.ఆర్.ఎస్. గ్రామ పార్టీ అధ్యక్షులు పాండవుల రామ్ రాజ్ ,వేముల బుచ్చి రెడ్డి , మాజీ వార్డ్ మెంబర్లు ముద్దం కుమారస్వామి . గోసంగి భాస్కర్ .బి.ఆర్.ఎస్ సీనియర్ నేతలు కోడూరి సురేందర్ . కీసరి ప్రకాష్ . ప్రస్తుత వార్డు మెంబర్లు ధార శ్రీనివాసులు .సంధ్య- స్వామి ,బి.ఆర్.ఎస్ సీనియర్ నేతలు కీసరి కిషన్ , భాస్కర్ ,సందీప్ శ్రావణ్ ,బి.ఆర్. ఎస్. సోషల్ మీడియా మామునూరి ప్రవీణ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోనీ గ్రామాలలో ఉల్లాస్ నవభారత సాక్షరత పరీక్షలు నిర్వహించిన అధికారులు



తెలంగాణ పత్రిక చారకొండ మార్చి 29

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలంలో మహిళా సంఘాల వయోజనులకు ఉల్లాస్ నవభారత సాక్షరత మూల్యాంకన పరీక్షలు శ్రీనిధి మేనేజ్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.చంద్రాయన్ పల్లి గ్రామ పంచాయతీలో ప్రాథమిక పాఠశాలలో లో వయోజనులకు ఉల్లాస్ నవభారత సాక్షరత మూల్యాంకన పరీక్షలు నిర్వహించారు.100 వయోజనులు పాల్గొన్నారు. సర్పంచ్ శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ వయోజనులకు అక్షరాశ్యత, విద్య ప్రమాణాలు పెంచే ఉద్దేశ్యంతో ఈ పరీక్షలు 100 మంది రాసినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు గడ్డమీది జయమ్మ, వివో ఏ మాడుగుల సంతోష,గ్రామ మహిళ సమస్య అధ్యక్షురాలు లక్ష్మమ్మ, వయోజనులు పాల్గొన్నారు.ఈ పరీక్షల్లో పాసైన వారు 5 వ తరగతి ఉతీర్ణులైనట్టు తెలిపారు. కార్యక్రమంలో వివో ఏ, లు పద్మ, అలివేల పాల్గొన్నారు. చారకొండ మండలంలో మహిళా సంఘాల మహిళలు మొత్తం 1214 మందికి 1182 మంది పరీక్షలు రాసినట్టు ఎపిఓ శ్రీనివాసులు తెలిపారు.

# మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

-డాక్టర్ బోప్ప సాగర్ ముస్తాబాద్ చే నిర్వహణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు డాక్టర్ బొప్ప సాగర్ ఎంబిబిఎస్ డిఎన్ బి ముస్తాబాద్ చేత నిర్వహించారు ముందుగా ఉచిత వైద్య శిబిరానికి మల్లు గారి పద్మ రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతు ఆనారోగ్య సమస్యలు విష జ్వరాలు ఆర్థోపెడిక్ సమస్యలు వేధిస్తున్నాయని ఇంకా అనేక అనారోగ్య సమస్యలు వాటిల్లకుండా జాగ్రత్తగా ఉండడానికి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని సర్పంచ్ మల్లు గారి పద్మ వివరించారు ముఖ్యంగా ఎండలు ఉష్ణోగ్రత పెరుగుతున్న సందర్భంగా వృద్ధులు పిల్లలు తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ మేనేజర్ వెంకటేష్ సిబ్బంది నవీన్ పవన్ అరుణ చామంతి నజియా తదితర సిబ్బందికులు పాల్గొన్నారు, మరిన్ని సేవలకై ముస్తాబాద్ లోని కొత్త బస్టాండ్ పోలీస్ స్టేషన్ రోడ్ వరలక్ష్మి హాస్పిటల్ సంప్రదించి సేవలను సద్వినియోగం చేసుకోగలరనీ కోరారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో టిసిఎస్ అయాన్ జాబ్ అచీవర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ పై అవగాహన కార్యక్రమం

-ఈ సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలి స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ -డాక్టర్ జి సుబ్బారావు.

గోదావరిఖని మార్చి 29( తెలంగాణ పత్రిక ప్రతినిధి).

గోదావరిఖని శారద నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీస్ అండ్ ఆధ్వర్యంలో టిసిఎస్ అయాన్ జాబ్ అచీవర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ అనే కార్యక్రమం మీద అవగాహన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి సుబ్బారావు అధ్యక్షత వహించగా,రిసోర్స్ పర్సన్ కుమార్, అంబేద్కర్ విశ్వవిద్యాలయం అధికారుల సూచన మేరకు అంబేద్కర్ విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమం మీద అవగాహన కల్పించుటకు ఏర్పాటు చేయడం జరిగింది అని విద్యార్థినీ విద్యార్థులను అనేక రకాల నైపుణ్యాల పట్ల మరియు ఉద్యోగ అవకాశాల పట్ల అవగాహన కల్పిస్తూ వారి పేర్లను నమోదు చేసుకోవడం జరిగింది . విద్యార్థినీ విద్యార్థులను నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి విద్యార్థినీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం తమ





వంతు కృషిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగింది. కావున ఇందులో తమ పేరును నమోదు చేసుకున్న వారికి విశ్వవిద్యాలయ అధికారులు విశ్వవిద్యాలయాలు ప్రస్కాట్ ని ద్వారా తమ యొక్క అర్హతలను బట్టి అడ్మిషన్ ఇస్తూ ఆపైన శిక్షణకు ఎంపిక చేయడం జరుగుతుంది. అని ఈ శిక్షణ ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్, బిజినెస్, ప్రజెంటేషన్ స్కిల్స్ మరియు ఇతర ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో చదువుకునే మొదటి మరియు రెండవ సంవత్సర విద్యార్థులు ఈ కార్యక్రమం కొరకు నమోదు చేసుకొని సరైన శిక్షణ పొంది అనేక రకాల మల్టీనేషనల్ కంపెనీలలో అత్యుత్తమైన ఉద్యోగ అవకాశాలు పొందగలరని తద్వారా వారి జీవితాలను మార్చుకోగలరని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి సుబ్బారావు ఆకాంక్షించారు. తదుపరి రిసోర్స్ పర్సన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని వివరించి అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కౌన్సిలర్లు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో మునుగోడు నియోజకవర్గం ఎడారిగా మారుతుంది

-మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

చండూరు తెలంగాణ పత్రిక మార్చి 29

చండూర్ మున్సిపల్ మునుగోడు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి... వివరాల్లోకి వెళితే శ్రీశైలం నుండి ఎదుల్ల వద్ద నీటి పంపకాలలో మునుగోడు నియోజకవర్గం లోని లక్ష్మాపురం, శివన్నగూడెం ప్రాజెక్టులకు అన్యాయం జరగబోతుంది ఏదుల్ల వద్ద మనకు 0.5 టిఎంసిలకు 436 అడుగుల వద్ద రెగ్యులేటర్ని ఏర్పాటు చేస్తే కొంతవరకు న్యాయం జరగవచ్చు అలా కాకుండా 440 మీటర్ల వద్ద రెగ్యులేటర్ ఏర్పాటు చేసి టన్నెల్ ద్వారా నీటిని పంపించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ద్వారా మునుగోడు నియోజకవర్గానికి అన్యాయం జరగబోతుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు . పంపకాల్లో ప్రభుత్వం సమతుల్యం పాటించాలని అదేవిధంగా వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి డిండి, శివన్నగూడెం, లక్ష్మాపురం ప్రాజెక్టు నిర్మించి నీళ్లు రానప్పుడు ఈ ప్రాజెక్టుల యొక్క వ్యయం వృధా అవుతుందని స్థానిక ఎమ్మెల్యే దీనిపై దృష్టి సారించి ప్రభుత్వంతో కొట్లాడి 436 మీటర్ల వద్ద రెగ్యులేటర్ని ఏర్పాటు చేస్తే కొంతవరకు న్యాయం జరుగుతుందని మునుగోడు ప్రజల తరఫునుండి ఎమ్మెల్యే కి చేతులు జోడించి వేడుకుంటున్నానని మునుగోడుకు అన్యాయం జరగవద్దని దీనికోసం ఎన్ని పోరాటాలైన చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సంబంధిత మంత్రుల దగ్గరికి వెళ్లి అడగాలని కోరారు. తనకు సొంత కాంట్రాక్టుల కోసం మంత్రి పదవి పై ఉన్న శ్రద్ధ ఇక్కడి ప్రజలపై పరిపాలనపై లేదని నీధులు ఉన్నప్పటికీ మునుగోడు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఎద్దేవా చేశారు.



## యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయండి : అఖిలపక్ష నాయకులు

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, మార్చి 29.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు పట్టణశీ నందు ఏప్రిల్ 4 న సాయంత్రం 5 గంటలకు జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని మణుగూరు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ప్రజలను కోరారు. ఆదివారం మణుగూరు లోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెరికా ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ, ప్రపంచ వనరుల మీద ఆధిపత్యం కోసం, ముఖ్యంగా ఆయిల్ నిక్షేపాల మీద ఆధిపత్యం కోసం ఆయిల్ నిల్వలు ఉన్న దేశాలపై ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, ఐక్యరాజ్య సమితి నిబంధనలను ధిక్కరిస్తూ, ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా దాడులు నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగానే గతంలో ఇరాక్, వెనుజులా తదితర దేశాలపై దాడులు నిర్వహించిందన్నారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై ఏకపక్షంగా యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని కుటుంబంతో సహా చంపడమే కాకుండా ఆ దేశ ముఖ్య నాయకత్వాన్ని, పసిపిల్లలను చంపిందన్నారు. ఈ యుద్ధం వలన ఆయా దేశాల ప్రజలే కాకుండా ప్రపంచ ప్రజలు కూడా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఈ యుద్ధ ప్రభావం మన భారతదేశంపై కూడా పడుతుందన్నారు. ఇప్పటికే ఈ యుద్ధం పేరుతో గ్యాస్, డీజిల్, పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతతో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు జీవించలేని దుర్భర పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కావున ఈ యుద్ధాన్ని వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కావున మణుగూరు లో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల



సమావేశంలో సరెడ్డి. పుల్లారెడ్డి, డి. సుధాకర్(సిపిఐ ), నెల్లూరు. నాగేశ్వరరావు(సిపిఎం), ఏ. చంద్రారెడ్డి (న్యూడెమోక్రసీ), ఎం. మోహన్ రావు(ఎంసిపిఐ (యూ), ఆర్. మధుసూదన్ రెడ్డి, (సిపిఐ ఎంఎల్ ప్రజాపందా), ఎండి రఫీ (ముస్లిం మిల్లత్ కమిటీ), గడ్డం. వెంకటేశ్వర్లు (ఏఐటీయుసి), ఎస్. సాంబశివరావు(సీఐటీయూ), ఎస్ డి. నాజర్ పాషా(ఐ ఎఫ్ టి యు ), ఎం. రాజేందర్, పి. ఆదిలక్ష్మి (పి ఓ డబ్ల్యు) మాట్లాడారు. ఈ సమావేశంలో ఎండి. సర్వర్, ఎస్. వెంకట్రావు, బొల్లం. రాజు, దుర్గం. ప్రణయ్, మంగీలాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలొ నీటి సమస్య రాకుండ ముందస్తుగ పైప్ లైన్ వేయించిన హుల్గేరా గ్రామ సర్పంచ్

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ : మార్చి 29

రైకోడ్ మండల్ లో హుల్గేరా గ్రామంలో గత ప్రభుత్వంలో ఊరడమా టెంపుల్ దగ్గర బోరు వేయించారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగు నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఊరడమ్మ టెంపుల్ దగ్గర నుంచి విలేజ్ లో (మిషన్ భగీరథ )రెండు ట్యాంకులు ఉన్నాయి'' పైప్ లైన్ కనెక్షన్'' ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న హులగేరా గ్రామ సర్పంచ్ గొల్ల నర్సింహులు. ఇచ్చిన మాట కోసం పైప్ లైన్ కలక్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరపడం జరిగింది. గ్రామ అభివృద్ధి కట్టుబడి పనిచేస్తున్న గ్రామ సర్పంచ్ నరసింహ గారికి హులగేరా గ్రామ ప్రజలు ధన్యవాదలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు పెద్దలు పాల్గొనడం జరిగింది



# యువత స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**

**కోదాడ, మార్చి 29 తెలంగాణ పత్రిక :**

యువతి యువకులు విద్యను పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని పదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల అయ్యప్ప దేవాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసినటువంటి బాలాజీ మోడ్యులర్స్ షాపును నిర్వాహకులు రామిశెట్టి బాలాజీ నాయుడు దంపతులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. నేటి యువత స్వయం ఉపాధి ద్వారా వ్యాపార మార్గాలను ఎన్నుకొని పదిమంది నిరుద్యోగ యువకులకు జీవన ఉపాధి కల్పించి వారి కాళ్లపై వారు నిలబడి సమాజంలో గౌరవంగా జీవించవచ్చు అని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతి యువకులకు అండగా నిలబడి బ్యాంకుల ద్వారా పెద్ద ఎత్తున రుణాలు కల్పించి వారి అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని వారి కాళ్లపై వారు నిలబడి యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు అలాగే షాప్ నిర్వాహకులు రామిశెట్టి బాలాజీ నాయుడు మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో నూతనంగా గృహాలను నేర్పించే యజమానులకు మా వద్ద హెచ్ డి హెచ్ఆర్ఎం వంటగది టీవీ యూనిట్ ఇండోర్స్ క్రోకిల్ అందమైన మోడల్స్ లో తయారుచేసి సరసమైన ధరలకు అందిస్తామని



తెలిపారు ఈ అవకాశాన్ని కోదాడ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చైతన్య నాయక్ కాంగ్రెస్ నాయకులు రావేళ్ళ కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ ,జాస్తి జయశంకర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే ధ్యేయం -పద్మప్రియా

**-మహిళా సంఘాల ఆధ్వర్యంలో వయోజనులకు రాత పరీక్ష**

**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చి 29 )**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వయోజనాలైన మహిళలకు అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. నిరక్షరాస్యతను తరిమికొట్టే ఉద్దేశంతో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం (ఎన్ ఐ ఎల్ పి) చేపట్టింది. 15 ఏళ్ల పైబడిన నిరక్షరాశులకు అక్షరాస్యతను పెంపొందించడం కోసం స్వచ్ఛంద సేవకుల చేత నడపబడే ప్రోగ్రాం ద్వారా పౌర భాగస్వామ్యం ప్రోత్సహిస్తూ సామాజ భాగస్వామ్యం ద్వారా అభ్యాసాన్ని ఒక సామాజిక ఉద్యమంగా ఎన్ఐఎల్పిబియు ఎల్ఎల్ఏఎస్ ఈ పథకంలో పనిచేస్తుంది. అందులో భాగంగా కానిపర్తి గ్రామంలో ఆదివారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం





రెండు గంటల వరకు వయోజనులకు అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిపిఎం పద్మప్రియ, ఏపిఎం లలితాదేవి, సీసీ సదాలక్ష్మి, గ్రామ సర్పంచ్ కోడిగుటి చేరాలు, ఉప సర్పంచ్ జనగాం శారిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డి పి ఎం పద్మప్రియ మాట్లాడుతూ మహిళలకి విద్య చాలా అవసరం అని దానివల్ల సమాజంలో గౌరవం లభిస్తుందని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్య నేర్చుకోవడం ద్వారా సమాజంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలకు విద్య అవసరమని ఈ పరీక్షలో విజయం సాధించిన మహిళలకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ ఇస్తారని దానివలన మనకు చాలా ప్రయోజనం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివోలు మాదిరెడ్డి సంధ్యారాణి, పెండెం ఉమారాణి, వివో అధ్యక్షులు సన్నపు పద్మ కన్నబోయిన వనిత మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల పాలిట వరం

**-నీలోజిపల్లి లో చెక్కుల పంపిణీ**



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 29, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని, ఆపద కాలంలో ఈ నిధి కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పభుత్వ వైద్యులపై పోలీస్ స్టేషన్ లో బాధిత ఎఎన్ఎం రజిత కుటుంబీకుల ఫిర్యాదు



**వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చి 29 (తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ మహిళ వైద్యులు శిరీష సౌజన్య అధిక పని భారం మానసికంగా వేధింపుల వల్లనే ఏఎన్ఎం రజిని ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని స్థానికులను సంబంధిత సహచర ఉద్యోగులను తమ విచారణలో వెల్లడించారన్నారని ఎన్ హెచ్ ఎం జేఏసీ రాష్ట్ర సెక్రటరీ సుమన్ అన్నారు ప్రభుత్వ వైద్యులు శిరీష సౌజన్య వేధింపుల వల్ల రోగులకు మరియు సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు ప్రస్తుతం ఏఎన్ఎం శిరీష పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రభుత్వ వైద్యులు పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వెంకటరమణ ఏఎన్ఎం మంజుల శ్రీధర్ నర్సింగరావు అనిల్ కుమార్ వెంకటేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యదర్శిగా కొత్త గౌ నీ శ్రావణ్ కుమార్ గౌడ్

**కామారెడ్డి ,మార్చి 29, ( తెలంగాణ పత్రిక జిల్లా పరిషత్)**



తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో కామారెడ్డి ప్రాంతానికి చెందిన కొత్తగా ఉంది శ్రావణ్ కుమార్ గౌడ్ భారీ మెజార్టీతో సెక్రటరీగా ఎన్నికయ్యారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన పోతగౌని నారాగౌని కుమారుడు శ్రావణ్ కుమార్ గౌడ్ 16 సంవత్సరాలుగా హైకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. గతంలో భారతదేశం కోశాధికారిగా ఎన్నికయ్యారు ప్రస్తుతం 2019. 21 సంవత్సరంకు కోశాధికారిగా ఎన్నికయ్యారు ప్రస్తుతం హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేస్తున్నారు గత గురువారం జరిగిన తెలంగాణ బార్ అసోసియేషన్ జరిగిన ఎన్నికల్లో శ్రావణ్ కుమార్ గౌడ్ భారీ మెజార్టీతో కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గుడ్మట్ల గ్రామస్తులు కామారెడ్డి ప్రాంత వాసులు శ్రావణ్ కుమార్ గౌడ్ ను అభినందిస్తున్నారు.

# నీటి సమస్య పరిష్కారమే లక్ష్యం : సర్పంచ్ పద్మ జగన్




**పాపన్నపేట, ప్రతినిధి మార్చి 29:(తెలంగాణ పత్రిక)**

వేసవిలో గ్రామ ప్రజలకు నీటి సమస్యలు లేకుండా తగు చర్యలు చేపట్టినట్లు కొత్తపల్లి సర్పంచ్ కుమ్మరి పద్మ జగన్ తెలిపారు. ఆదివారం గ్రామం లోని 8 వార్డు, 5 వార్డులో నూతన మోటార్లు, స్టార్టర్లు బిగించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ వాంకిడి రాము,వార్డు సభ్యులు..సుజాత, రామక్రిష్ణ, దుర్గయ్య, లక్ష్మి, నాయకులు కృష్ణ, శ్రీను. కుమార్, నరహరి, ఎల్లప్ప, మల్లేశం తదితరులు ఉన్నారు.

# ప్రజాసేవలో దూసుకుపోతున్న ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి






**గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 29**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి గ్రామ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకుంటూ దూసుకుపోతున్నారు గ్రామంలో సమస్య ఎక్కడ ఉన్న నేను ఉన్నానంటూ ముందుకు నడుస్తున్నారు ఆదివారం రోజున కేజీ టు పీజీ దగ్గర మెయిన్ రోడ్డు పై మురికి కాలువ సమస్య తో చాలా రోజుల నుంచి ఎంతో ఇబ్బందిగా ఉన్నటువంటి దానిని యుద్ధ ప్రాతిపదికన తీసివేసి సమస్య పరిష్కరించారు జరిగింది మురికి నీరు మోరి లో కాకుండా రోడ్డుపై పాడతా ఉంటే వెంటనే అట్టి సమస్యను పరిష్కరించి స్థానికుల సమస్యలు పరిష్కరిస్తూ మన్నెలను పొందుతున్నాడు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-వైద్యాధికారిణి దుర్గాభవాని.**

**తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 29.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో నేడు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ఒక సువర్ణావకాశమని ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ దుర్గాభవాని తెలిపారు. పినపాక పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని తెలిపారు. శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

# ఇందిరమ్మ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టిన కౌన్సిలర్ అశోక్





**మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 29:(తెలంగాణ పత్రిక):-**

ఈ రోజు ఉదయం ఇందిరమ్మ కాలనీ లో గత పది సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోక గతంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ఏ సమస్యను పట్టించుకోకుండా లే అవుట్ 1లో కనీసం త్రాగడానికి నీళ్ళు లేక నానా ఇబ్బందులు పడుతుంటే వారి దగ్గరకు వెళ్ళి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేయడం జరిగింది. అదే అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం వివేకానంద కాలనీకి వెళ్లాలంటే వర్షాకాలంలో పొలాల నుంచి వచ్చి నీరంతా రోడ్లమీదకి రావడం ద్వారా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు సహకారంతో జేసీబీ తెచ్చి దగ్గర ఉండి పైపులు వేయించడం జరిగింది. 6వ,వార్డు అభివృద్ధి ప్రదాత కౌన్సిలర్ అడోత్ అశోక్ వారి వెంట వార్డు అధ్యక్షుడు అంబటి వెంకట కృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్,లే అవుట్ 4 ఇంచార్జ్ పల్లె భాస్కర్,భాష నాయక్ వివేకానంద కాలనీ చెందిన మన్మధ రెడ్డి, కుమార్, సందీప్, సైదా చారి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, భిక్షం, దీప్ల, లక్ష్మీ, వర లక్ష్మి, సుజాత, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులలో పాల్గొన్న సర్పంచ్ మల్లు గారి పద్మ



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 29**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ఆదివారం రోజున గ్రామపంచాయతీ పరిధిలోని ఏడు ఎనిమిది వార్డులలో బోరు వేయడం అలాగే తొమ్మిదవ వార్డులో కొత్త బోరు మోటర్ ను బిగించడం జరిగింది గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన వరలక్ష్మి హాస్పిటల్ ఉచిత రెడ్డి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఒక్క రోజులోనే వివిధ కార్యక్రమాలు చేపట్టడం హర్షించ తగ్గ విషయం రానున్న రోజుల్లో కూడా ఇలాగే గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గం అందరూ కలిసి ముందుకు సాగాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలో విజేతగా వైష్ణవి



పాపన్నపేట, ప్రతినిధి మార్చి 29:(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన కరెల్ల వైష్ణవి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం హన్మకొండ లో జరిగిన వేడుకలో ప్రముఖ కవి ,సినీ గేయ రచయిత మిట్ట పల్లి సురేందర్, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ నగదు ,మెమెంటో ప్రశంసా పత్రం అందజేశారు. రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ , తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్, నాగరాజు ,నర్సింలు అభినందించారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ


-17వ వార్డు కౌన్సిలర్ అరుణ సిద్ధిరాములు



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 29 మార్చి

మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ అరుణా సిద్ధిరాములు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. వార్డు పరిధిలో ఏ ఇంటిలోనైనా ఆడపిల్ల పెళ్లి జరుగుతున్న సందర్భంలో "కుమార్తె వివాహ సహాయం" పేరుతో బియ్యం మరియు రూ. 5,116 నగదు ఆర్థిక సాయం అందజేస్తామని ఇచ్చిన హామీని ప్రస్తుతం అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు ఉపశమనం కలుగుతుండగా, స్థానిక ప్రజలు కౌన్సిలర్ సేవలను అభినందిస్తున్నారు. ఎన్నికల హామీలను నిజం చేయడంలో ఆమె చూపుతున్న కృషి ఆదర్శంగా నిలుస్తోందని వార్డు ప్రజలు పేర్కొంటున్నారు.

## అసెంబ్లీ నుంచి బిఆరెస్ సభ్యులు సస్పెన్షన్




(తెలంగాణ పత్రిక) 29 మార్చి

తెలంగాణ అసెంబ్లీ నుంచి BRS సభ్యుల సస్పెన్షన్ ఈరోజు, రేపు సభ నుంచి సస్పెన్షన్ BRS సభ్యులను రెండు రోజులు సస్పెండ్ చేసిన స్పీకర్ బడ్జెట్‌పై చర్చను అడ్డుకుంటున్నారని సస్పెన్షన్ కౌశిక్ వ్యవహారం ఎథిక్స్ కమిటీకి సిఫార్స్ ఎథిక్స్ కమిటీకి సిఫార్స్‌చేస్తూ అసెంబ్లీ తీర్మానం ఎథిక్స్ కమిటీ నివేదిక ఆధారంగా కౌశిక్‌పై చర్యలు.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు.. రెండు చోట్ల విజయ్ పోటీ

(తెలంగాణ పత్రిక) 29 మార్చి



త్వరలో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టీవీకే తరఫున బరిలో నిలవనున్న అభ్యర్థుల జాబితాను ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ వెల్లడించారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నుంచి విజయ్ పోటీ చేయనున్నారు. చెన్నైలో జరిగిన సభలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా అభ్యర్థులను పరిచయం చేశారు.

## శ్రీవారి దర్శనం 8 గంటలు

(తెలంగాణ పత్రిక) 29 మార్చి తిరుమల




శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం 26 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు నిన్న శ్రీవారిని దర్శించుకున్న 82,040 మంది భక్తులు హుండీ ఆదాయం రూ. 3.18 కోట్లు.

## అసెంబ్లీలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘాటు సవాల్

-200 కోట్ల అవినీతి ఆరోపణలు, సీబీఐ విచారణ డిమాండ్, రాజీనామాకు సిద్ధమని ప్రకటన.

వరంగల్ ఉమ్మడి జిల్లా 29 మార్చి (తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పాలనలో వేల కోట్ల అవినీతి చేసిన వారు ఇప్పుడు దొంగలే దొంగ అని ఆరోపించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. BRS నాయకులు సుమారు 200 కోట్ల అక్రమ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించిన ఆయన, ఈ వ్యవహారంపై వెంటనే CBI, CID దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ అవసరమని స్పష్టం చేశారు. తాను చేసిన ఆరోపణలు తప్పని నిరూపితమైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటించారు. అదే విధంగా కేటీఆర్, హరీష్ రావు కూడా రాజీనామాకు సిద్ధమా అని ప్రశ్నిస్తూ సవాల్ విసిరారు. హనుమకొండలో పార్క్ భూమిని ఆక్రమించి పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకున్నారనే ఆరోపణలను ప్రస్తావిస్తూ, దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తన రాజీనామా లేఖను



నేరుగా స్పీకర్ కి పంపిస్తున్నానని తెలిపారు. ప్రతిపక్షాలకు ధైర్యం ఉంటే తమపై వచ్చిన ఆరోపణలు తప్పని నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు.

## పలు పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్

29 మార్చి (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నేడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, మృతి చెందిన పలువురు కుటుంబాలను పరామర్శించారు. తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మోరంపూడి సత్యనారాయణ దశ దిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మధిర పట్టణంలో ఇటీవల కన్నుమూసిన టీడీపీ సీనియర్ నాయకులు గంజి నారాయణరావు నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరమర్శించినారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, కరుమురి వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు కట్టా కృష్ణార్జున రావు, కామినేని శ్రీనివాసరావు, మోరంపూడి ప్రసాద్, దుగ్గిదేవర వెంకట లాల్, మొండితోక జయకర్,



వాసిరెడ్డి నాగేశ్వర రావు, రంగిశెట్టి కోటేశ్వర రావు, చుంచు విజయ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నాకు నా పిల్లలకు న్యాయం చేయండి మహాప్రభో

-రాళ్లపల్లి ప్రశాంతి మరియు పిల్లలు ఆవేదన.

కడప జిల్లా 29 మార్చి (తెలంగాణ పత్రిక)

మీ స్పందన. బద్వేల్ డివిజన్ ఇంచార్జ్. పుల్లూరు ఖాజావలి. మార్చి 29. పోరుమామిళ్ల కడప జిల్లా పోరుమామిళ్ల మండలం గిరి నగర్ కు చెందిన రాళ్లపల్లి ప్రశాంతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా పేరు రాళ్లపల్లి ప్రశాంతి(29) భర్త గుర్రం మధుసూదన్ వృత్తి గృహిణి అయిన నేను మనవి చేయడం ఏమనగా మా తల్లిదండ్రులైన రాళ్లపల్లి గురయ్యా రాళ్లపల్లి బాల గుర్రమ్మలకు మేము ఇద్దరం కుమార్తెలము. ఒక కుమారుడు సంతానం అందులో నేను మొదటి కుమార్తెను. నాకు నా భర్త అయిన గుర్రం మధుసూదన్ తో 26/5/2019వ తేదీన పోరుమామిళ్లలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఇరువురి కుటుంబ సభ్యులు మరియు పెద్దల సమక్షంలో వివాహం అయినది. ప్రస్తుతం నా భర్త బద్వేలు మండలం వీరపల్లె పంచాయతీకి వీఆర్వో గా పని చేయుచున్నాడు. మా వివాహ సమయంలో నా తల్లిదండ్రులు నా భర్తకి కట్నం కింద 15 తులాల బంగారం. ఐదు లక్షల రూపాయలు కట్నం ఇచ్చినారు. నా భర్తకి గతంలో వేరే అమ్మాయితో వివాహం అయ్యి విడాకులు తీసుకున్నారు. ఆ విషయము మాకు చెప్పకుండా మా అత్త మామ దాచిపెట్టి పెళ్లి చేశారు. పెళ్లి అయిన కొద్ది రోజులకి నా భర్త మా మామ గుర్రం కృష్ణయ్య. మా ఆడపడుచు గుర్రం మణిద్వీపరులు నన్ను అదనపు కట్నం తీసుకొని రమ్మని చీటికిమాటికి నన్ను తిడుతూ కొడుతూ వేధిస్తూ ఉన్నారు. నేను అలాగే వారు పెట్టే బాధలను భరిస్తూ ఉన్నాను. ఈ క్రమంలో పెళ్లి అయిన సంవత్సరం కి నా భర్త. మా మామ. మా ఆడపడుచు ముగ్గురు అదరపు కట్నం తీసుకొని రమ్మని నన్ను వేసి చిత్రహింసలు చేసి కొట్టి. బయటికి గెంటేశారు. నేను మా తల్లిదండ్రుల వద్దకు వెళ్లి విషయం చెప్పగా మా తల్లిదండ్రులు నా భర్తకి నచ్చజెప్పి బాగా చూసుకోమని చెప్పి నన్ను నా భర్త దగ్గర వదిలిపెట్టారు. ఈ క్రమంలో నాకు ఒక పాప ఒక బాబు పుట్టారు. నాకు పిల్లలు పుట్టిన తర్వాత కూడా నా భర్త ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. అంతేకాక నా భర్త వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని నన్ను నా పిల్లల్ని సరిగ్గా చూసుకోకుండా నన్ను శారీరకంగా. మానసికంగా వేధిస్తున్నాడు. నా భర్తకు సపోర్టుగా మా మామ. మా ఆడపడుచు ఇద్దరు ఉంటూ నన్ను శారీరకంగా మానసికంగా వేధిస్తున్నారు. నా భర్తతో అక్రమ సంబంధం గురించి నేను అడగగా నన్ను ఇష్టం వచ్చినట్లు కొడుతున్నాడు. మా మామ మా ఆడపడుచు నా భర్తకు సపోర్టుగా వాడు మగవాడు ఎంతమందినైనా ఉంచుకుంటాడు పెళ్లి చేసుకుంటాడు మర్యాదగా నువ్వు సంసారం చేసుకో లేకుంటే నిన్ను కూడా వదిలేస్తాడు అని



బెదిరిస్తున్నారు. ఇప్పటికీ ఎనిమిది నెలల నుండి నా భర్త నన్ను నా పిల్లలను బాగోగులు చూసుకోకుండా వదిలేశాడు. ఇప్పుడు నేను నా పిల్లలు బాడుగ ఇంటిలో ఉంటున్నాము. నేను ఇంటి బాడుగ కట్టడానికి నా పిల్లల పోషణకి. వాళ్ల చదువులకి. నేను ఆర్థికంగా చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నాను. ఈ విషయం పోరుమామిళ్ల తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు కు విన్నవించుకోగా తగు న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఎంత మంది ప్రభుత్వ అధికారులు చెప్పిన తాను ప్రవర్తన మార్చుకోనని అంటున్నారు .కావున నా మీద నా పిల్లల మీద దయవుంచి తగు న్యాయం చేసి నా కుటుంబానికి అతని కి వచ్చే నెల జీతం లో సగభాగం ఇవ్వాలని పిల్లల బాగోగులు చూడాలని ప్రభుత్వ అధికారులు తగు న్యాయంచేస్తారని ఆశిస్తూ కోరుకుంటున్నాను అన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించకపోవడం రాజ్యాంగ ఉల్లంఘనే

-దళిత హక్కుల పోరాట సమితికడప జిల్లా అధ్యక్షులు

-నాగ దాసరి ఇమ్మానుయేలు

కడప జిల్లా 29 మార్చి (తెలంగాణ పత్రిక)

భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కును దళిత క్రైస్తవులకు వర్తింపజేయడంలో జరుగుతున్న చారిత్రక అన్యాయంపై దళిత హక్కుల పోరాట సమితి కడప జిల్లా అధ్యక్షులు నాగ దాసరి ఇమ్మానుయేలు సిపిఐ ఏరియా కార్యదర్శి మస్తాన్ పట్టణ కార్యదర్శి బాల ఓబయ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక జేవీ భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి బద్వేలు ఏరియా సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష రాత్రికి రాత్రే మాయం కాదని, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా కేవలం హిందూ దళితులకు మాత్రమే ఎస్సీ హోదాను పరిమితం చేశారు అని ఆ తర్వాత 1956లో సిక్కులకు, 1990 బౌద్ధులకు సవరణలు చేసి హోదా కల్పించిన ప్రభుత్వం క్రైస్తవ దళితులను విస్మరించడం ఆర్టికల్ 14 (సమానత్వం) మరియు ఆర్టికల్ 15 (వివక్ష రహితం) ఉల్లంఘనే అన్నారు. ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ) ప్రకారం ఒక వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించినందుకు గాను, అతనికి రాజ్యాంగపరంగా అందాల్సిన సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. జి ఓ యం ఎస్ నం . 341 (సాంఘిక సంక్షేమ శాఖ) ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దళిత క్రైస్తవులను 'బిసి-సి' ( బిసి - సి) వర్గంగా గుర్తించారు. అయితే, వీరికి అందుతున్న 1% రిజర్వేషన్ వారి జనాభా ప్రాతిపదికన ఏమాత్రం సరిపోదని, వీరికి పూర్తిస్థాయి ఎస్సీ (స్సీ ) హోదా కల్పించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. దళిత క్రైస్తవ కుటుంబాలు నేటికీ సామాజికంగా




వెలివేతకు గురవుతున్నాయి. వీరికి ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (ఎస్ సి/ఎస్ టి అట్రాసిటీ చట్టం) రక్షణ లేకపోవడం వల్ల దాడులు జరిగినప్పుడు న్యాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికలో దేశవ్యాప్తంగా దళిత క్రైస్తవుల పరిస్థితి ఇతర ఎస్సీల కంటే హీనంగా ఉందని, మతంతో సంబంధం లేకుండా వారికి ఎస్సీ హోదా ఇవ్వాలని సిఫార్సు చేసింది అన్నారు. కుమారప్ప కమిటీ సచార్ కమిటీ నివేదిక ప్రకారం క్రైస్తవ దళితులలో 75% పైగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. వీరు విద్య, ఉపాధి రంగాల్లో తీవ్రంగా వెనుకబడి ఉన్నారుఅన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను సవరించి, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవుల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి, విద్యార్థులకు ఎస్సీలతో సమానంగా స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సదుపాయాలు కల్పించాలి. మతం మారిన దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ఎస్ సి/ఎస్ టి అట్రాసిటీ చట్టంను వారికి కూడా వర్తింపజేయాలి అన్నారు. "న్యాయం అనేది మతానికి బందీ కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పడగ వెంకటరమణ, జిల్లా కోశాధికారి కృప, ఏరియా అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ పెంచలయ్య దళిత నాయకులు పాల్గొన్నారు

# బిజినెస్

## భారత్‌లో ఐఫోన్ ప్రియులకు షాక్.. పెరగనున్న పాత మోడళ్ల ధరలు!



(తెలంగాణ పత్రిక) 29 మార్చి

భారత్‌లో ఐఫోన్ కొనాలనుకునే వారికి ఇది కొంత నిరాశ కలిగించే వార్త. టెక్ దిగ్గజం యాపిల్ తీసుకున్న ఒక కీలక నిర్ణయంతో పాత ఐఫోన్ మోడళ్ల ధరలు పెరగనున్నాయి. రిటైలర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలను నిలిపి వేయడంతో, వినియోగదారులు ఐఫోన్ 14, 15 వంటి పాత సిరీస్ మోడళ్ల పై సుమారు రూ.5,000 వరకు అదనంగా చెల్లించాల్సి రావచ్చు. ఇంతకాలం యాపిల్ తన ఆఫ్‌లైన్ రిటైల్ భాగస్వాములకు డిమాండ్ జనరేషన్ (డీజీ) సపోర్ట్ పేరుతో కొన్ని ప్రోత్సాహకాలను అందించేది. దీనివల్ల రిటైలర్లు ఫోన్ అధికారిక ధర (ఎంఆర్పీ) పై వినియోగదారులకు డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ఇవ్వగలిగేవారు. అయితే, ఇప్పుడు యాపిల్ ఈ సపోర్ట్‌ను నిలిపి వేస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. దీంతో రిటైలర్లు ఇకపై భారీ తగ్గింపులు ప్రకటించే అవకాశం ఉండదు. ఈ నిర్ణయం వల్ల ఫోన్ల అధికారిక ధరలో ఎటువంటి మార్పు ఉండదు. కానీ, డిస్కౌంట్లు తగ్గడం వల్ల వినియోగదారుడు చెల్లించే తుది ధర పెరుగుతుంది. ముఖ్యంగా తక్కువ బడ్జెట్‌లో పాత ఐఫోన్ మోడల్‌ను కొనుగోలు చేయాలని భావించే వారి పై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్‌లో ధరల పై మరింత నియంత్రణ సాధించడం, పాత, కొత్త మోడళ్ల మధ్య ధరల వ్యత్యాసాన్ని తగ్గించి వినియోగదారులను కొత్త మోడళ్ల వైపు మళ్లించే వ్యూహంలో భాగంగానే యాపిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. యాపిల్ నుంచి దీని పై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# బ్యాంకింగ్‌లో కొత్త నిబంధనలు

(తెలంగాణ పత్రిక) 29 మార్చి

ఇటీవల డిజిటల్ బ్యాంకింగ్ బాగా పెరిగిపోయింది. దీంతో సైబర్ కేటుగాళ్లూ పెరిగిపోయారు. డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు వాటి పిన్ నంబర్లనీ చోరీ చేసి ఉన్నదంతా ఊడ్చేస్తున్నారు. దీనికి చెక్ పెట్టేందుకు ఏప్రిల్ 1 నుంచి బ్యాంకులు డిజిటల్ లావాదేవీల చెల్లింపుల కోసం రెండంచెల సేఫ్టీ విధానాలను అమలు చేయబోతున్నాయి. ఈ లావాదేవీల కోసం ఖాతాదారులు ఇక ఓటీపీ ఒక్కటి ఎంటర్ చేస్తే సరిపోదు. పాస్‌వర్డ్‌తో పాటు ఎంపిన్ (మొబైల్ పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబర్) కూడా ఎంటర్ చేస్తేనే ఆ లావాదేవీ పూర్తవుతుంది. లావాదేవీల మొత్తం ఎక్కువగా ఉంటే చెకింగ్ ప్రాసెస్ మరింత కఠినంగా ఉంటుంది. దీనివల్ల చెల్లింపుల ప్రక్రియ కొంత ఆలస్యం కావచ్చు.

**ఏటీఎం చార్జీలు పైకి**

ప్రస్తుతం బ్యాంకు కస్టమర్లు తమకు ఖాతా ఉన్న బ్యాంకుల ఏటీఎంల నుంచి నెలకు ఐదు వరకు ఉచిత నగదు విత్‌డ్రాయల్స్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 1 నుంచి కొన్ని బ్యాంకులు యూపీఐ ఆధారిత నగదు విత్‌డ్రాయల్స్‌ను కూడా ఇందులో కలుపుతున్నారు. అంటే యూపీఐ లేదా ఏటీఎం కార్డు ద్వారా ఇక నెలకు ఐదుసార్లు మాత్రమే నగదు తీసుకోవటానికి అనుమతిస్తారు. అంతకు మించితే ఒక్కో లావాదేవీకి రూ.23 చార్జీతో పాటు జీఎస్‌టీ బాదుడు తప్పదు. దీనివల్ల తరచు గా లేదా ఒక మాదిరిగా ఏటీఎం, యూపీఐ లావాదేవీలు చేసే ఖాతాదారులపై ఏడాదికి రూ.400 నుంచి రూ.800 వరకు భారం పడుతుందని భావిస్తున్నారు.

**ఏటీఎం విత్ డ్రాయల్స్ పై పరిమితి**

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వంటి కొన్ని బ్యాంకులు డెబిట్ కార్డుల ద్వారా చేసే నగదు ఉపసంహరణలపై పరిమితులు పెట్టాయి. డెబిట్ కార్డు ద్వారా రోజూ ఒకేసారి పెద్దమొత్తంలో నగదు విత్‌డ్రా చేసే వారిపై ఇది తీవ్ర ప్రభావం చూపించనుంది. దీంతో ఇక వీరు ఈ కార్డుల ద్వారా అనేక సార్లు లేదా డిజిటల్ లావాదేవీల ద్వారా తమ నగదు విత్‌డ్రాయల్స్ పూర్తి చేయాల్సి ఉంటుంది.




**మార్పులు ఎందుకంటే?**

దేశంలో డిజిటల్ బ్యాంకింగ్ కార్యకలాపాలు ముఖ్యంగా యూపీఐ ఆధారిత కార్యకలాపాల పరిమాణం భారీగా పెరిగిపోతోంది. దీంతో సైబర్ మోసాలు పెరిగిపోయి రక్షణ ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఖర్చులు పెరిగి పోవడంతో బ్యాంకులు ఏటీఎం సర్వీస్ చార్జీలు పెంచక తప్పడం లేదు

**ఎవరి పై భారం?**

తరచూ ఎటీఎంలు, యూపీఐ లావాదేవీలు జరిపే ఖాతాదారులు, బ్యాంకులు తరచుగా పంపించే అలర్ట్స్, స్టేట్‌మెంట్లు పెద్దగా చూడని ఖాతాదారులు, నగదు ఉపసంహరణలు ఎక్కువగా చేసే చిన్న వ్యాపారులు, రిటైరీలు

**ఏం చేయాలంటే ?**

మీ నెలవారీ ఏటీఎం, యూపీఐ ఉపసంహరణలు పరిమితులకు లోబడి ఉన్నాయో లేదో తరచూ చెక్ చేసుకోవాలి, సైబర్ కేటుగాళ్ల నుంచి రక్షణ కోసం బ్యాంకులు సూచించిన అన్ని భద్రతా నిబంధనలు పాటించడం..

# పీఎం ఈ-డ్రైవ్ స్కీమ్‌లో సవరణలు

(తెలంగాణ పత్రిక) 29 మార్చి

ప్రధాన మంత్రి ఎలక్ట్రిక్ డ్రైవ్ రెవల్యూషన్ ఇన్ ఇన్నోవేటివ్ వెహికిల్ ఎన్‌హాన్స్‌మెంట్ (పీఎం ఈ-డ్రైవ్) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సవరించింది. కొత్త అర్హత గడువును నిర్దేశించడంతో పాటు విద్యుత్ ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు అందించే సబ్సిడీపైనా పరిమితులు విధించింది. 2026 జూలై 31 వరకు రిజిస్టర్ చేసుకునే ఎలక్ట్రిక్ టూవీలర్లు, 2028 మార్చి 31 వరకు రిజిస్టర్ చేసుకునే ఎలక్ట్రిక్ త్రీవీలర్లకు మాత్ర మే ఈ పథకం కింద ప్రోత్సాహకాలు లభించనున్నా యి. అంతేకాదు, రూ.1.5 లక్షల వరకు (ఎక్స్-ఫ్యాక్టరీ) ధర కలిగిన ఎలక్ట్రిక్ టూవీలర్లు, రూ.2.5 లక్షల వరకు విలువైన ఎలక్ట్రిక్ త్రీవీలర్లకు మాత్రమే ఈ పథకం ద్వారా సబ్సిడీ లభించనుంది. 2028 మార్చి 31 గడువుతో కూడిన ఈ పథకం ద్వారా సబ్సిడీ చెల్లింపులకు కేంద్రం రూ.10,900 కోట్లు కేటాయించింది. నిధులను మరింత పెంచే అవకాశం లేదని స్పష్టం చేసింది. అంటే, గడువుతో సంబంధం లేకుండా సబ్సిడీ చెల్లింపుల మొత్తం రూ.10,900 కోట్లకు చేరుకోగానే పథకం పూర్తవుతుంది.

## ఐపీఎల్ చరిత్రలోనే తొలి బ్యాటర్‌గా.. విరాట్ కోహ్లీ అరుదైన ఘనత

(తెలంగాణ పత్రిక) 29 మార్చి

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు శుభారంభం చేసింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 202 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు.. 15.4 ఓవర్లలోనే ఛేదించింది. ఈ గెలుపులో స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించాడు. భారీ షాట్లతో బౌలర్ల పై విరుచుకుపడుతూ 69 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే విరాట్ ఓ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా.. ఛేదనలో 4వేలకుపైగా పరుగులు చేసిన బ్యాటర్‌గా కింగ్ కోహ్లీ నిలిచాడు. ఇక టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆరో బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో పాకిస్థాన్ ఆటగాడు షోయబ్ మాలిక్‌ను విరాట్ అధిగమించాడు. మాలిక్ 557 మ్యాచుల్లో 13,571 పరుగులు చేయగా.. విరాట్ 415 మ్యాచుల్లోనే 13,612 పరుగులు సాధించాడు.

**రిటైర్‌మెంట్ వెనక్కి తీసుకోవాలి: అంబటి రాయుడు**

విరాట్ కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఇప్పుడు మనం చూసింది కేవలం ట్రైలర్ మాత్రమే. ఐపీఎల్‌లో అతడి




నుంచి బెస్ట్ గేమ్ ఇంకా రాలేదనే చెబుతా. ఫిట్‌నెస్‌కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పటికీ మైదానంలో చురుగ్గా ఉన్నాడు. అతడి అంతర్జాతీయ కెరీర్ కనీసం ఐదారేళ్లు ఉందని అనుకుంటున్నా. టెస్టుల్లోకి విరాట్ పునరాగమనం చేయాలి. కెప్టెన్సీ చేపట్టాలి. భారత క్రికెట్‌లో కోహ్లీ అత్యుత్తమ సారథి అని భావిస్తా' అని రాయుడు వెల్లడించాడు.

## ఆ ప్లేయర్ల పై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకోవాలి

(తెలంగాణ పత్రిక) 29 మార్చి

చివరి క్షణంలో ఐపీఎల్‌లో ఆడబోమని ప్రకటించే క్రికెటర్లపై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకోవాలని టీమిండియా మాజీ ప్లేయర్ సునీల్ గావస్కర్ సూచించాడు. ఐపీఎల్ వేలంలో ఎంపికై తీరా లీగ్ ప్రారంభమవుతందనగా ఆటగాళ్లు వైదొలగడం సరైన పద్ధతి కాదని అన్నాడు. అలా జరగకుండా నిరోధించడానికి ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధన బలంగా లేదని అభిప్రాయపడ్డాడు. ఈ రూల్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నాడు. 'బెన్ డకెట్ గత యాషెస్ సిరీస్‌లో బాగా ఆడాడు. ది హండ్రెడ్ లీగ్‌లో రూ.2 కోట్లు దక్కించుకున్నాడు. అక్కడ మంచి ప్రైస్ రావడంతో ఐపీఎల్‌లో ఆడబోనని ప్రకటించాడు. టెస్టు కెరీర్‌పై దృష్టి పెట్టేందుకు రావడం లేదని బయటకు చెప్పి ఉండొచ్చు. కానీ అతడు హండ్రెడ్ లీగ్‌లో ఆడనున్నాడనే విషయం అందరికీ తెలుసు. ఇలాంటి సమస్యలకు బీసీసీఐ చెక్ పెట్టాలి. ఇలా చేసే ప్లేయర్లపై బీసీసీఐ విధిస్తోన్న రెండేళ్ల నిషేధం సరిపోదు. అది ఎవరిపైనా ప్రభావం చూపించదు. కాబట్టి బీసీసీఐ కఠినమైన నిబంధనలు తీసుకురావాలి' అని గావస్కర్ వెల్లడించాడు.

**ఆ నిర్ణయం సరిగ్గా అనిపించలేదు..**

శనివారం ఆర్సీబీ-ఎస్ఆర్‌హెచ్ మధ్య మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో హైదరాబాద్ బ్యాటర్ క్లాసెన్ క్యాచ్ వివాదాస్పదమైంది. అది ఔటా? నాటౌటా? అనే చర్చ నడుస్తోన్న నేపథ్యంలో ఈ విషయంపై సన్నీ స్పందించాడు. 'థర్డ్ అంపైర్ మరికాస్త సమయం కేటాయించాలి. సమీక్షించేందుకు తొందర




అవసరం లేదు. ఫిల్ సాల్ట్ బౌండరీ లైన్‌ను టచ్ చేసినట్లు కొందరికి అనిపించింది. ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు జాగ్రత్త వహించాలి. బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద బ్యాటర్‌కు అవకాశం రావాలి. అందుకే నాకు ఈ నిర్ణయం సరిగ్గా అనిపించలేదు' అని సన్నీ వివరించాడు.

# స్పోర్ట్స్

## ప్రొఫెషనల్ బాక్సింగ్‌లోకి మేరీకోమ్!




(తెలంగాణ పత్రిక) 29 మార్చి

భారత స్టార్ బాక్సర్ మేరీకోమ్ ప్రొఫెషనల్ బాక్సింగ్‌లోకి అడుగు పెట్టేందు కు రెడీ అవుతున్నట్లు కనిపిస్తుంది. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను ప్రొఫెషనల్ బాక్సింగ్‌లోకి అడుగుపెట్టాలని ఆలోచిస్తు న్నట్లు తెలిపారు. 2012 లండన్ గేమ్స్‌లో కాంస్యం గెలిచి.. ఒలింపిక్ పతకం సాధించిన తొలి భారత మహిళా బాక్సర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమెకు అమెచ్యూర్ బాక్సింగ్ వయోపరిమితి దాటడంతో పోటీలకు దూరంగా ఉంటుంది. ఈ క్రమం లోనే ప్రొఫెషనల్ బాక్సింగ్‌లోకి ఎంట్రీ ఇవ్వాలని భావిస్తోందని సమాచారం. 'సండేస్ ఆన్ సైకిల్' అనే కార్యక్రమంలో పాల్గొన్న మేరీకోమ్ మాట్లాడుతూ..' నా క్రీడా జీవితంలో అనేక ముఖ్యమైన ఘటనలు ఉన్నాయి.వాటి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆరు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లు గెలవడం అద్భుతం. దేశం తరపున అమెచ్యూర్ బాక్సింగ్‌లో ఇక పై పోటీపడలేని దశకు నేను చేరుకున్నాను. అయితే ప్రొఫెషనల్ బాక్సింగ్ తో ఒక కొత్త అవకాశం వచ్చింది' అని ఆమె అన్నారు.'నేను ప్రస్తుతం ప్రొఫెషనల్ బాక్సింగ్ గురించి ఆలోచించడానికి కొంత సమయం తీసుకుంటున్నాను. నేను ఇంకా ఏమి చేయగలనో ప్రజలకు చూపించడానికి, తిరిగి పుంజుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాను. నేను నా అకాడమీతో చాలా సన్నిహితంగా ఉంటాను. నేను అక్కడ ఉండలేకపోయినప్పటికీ, ఫోన్ కాల్స్ ద్వారా అకాడమీని నిర్వహిస్తూ, పర్యవేక్షిస్తూ ఉంటాను. వయసుతో సంబంధం లేకుండా, వీలైనంత కాలం ఫిట్‌గా ఉండాలన్నదే నా కల' అని ఆమె అన్నారు. యువతలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మేరీ కోమ్ ప్రశంసించారు.

## అల్లు అర్జున్ ఇంత గొప్ప డాన్సర్ కావడానికి నేనే కారణం": రాధిక ఫన్నీ కామెంట్స్



(తెలంగాణ పత్రిక) 29 మార్చి

సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో నవ్వులు పూయిస్తున్నాయి. అల్లు అర్జున్ ఇంత గొప్ప డ్యాన్సర్ కావడానికి పరోక్షంగా తానే కారణమని ఆమె చమత్కరించారు. ప్రస్తుతం ఆమె న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్న ఒక డ్యాన్స్ రియాలిటీ షోలో ఈ ఆసక్తికర సంభాషణ జరిగింది. షోలో భాగంగా ఒక కంటెస్టెంట్ 'పుష్ప' సినిమాలోని పాటకు అద్భుతంగా డ్యాన్స్ చేశాడు. ఆ ప్రదర్శన చూసిన అనంతరం రాధిక మాట్లాడుతూ.. "అల్లు అర్జున్ అంత మంచి డ్యాన్సర్ అవ్వడానికి కారణం నేనే" అని అన్నారు. దీంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. దీనికి ఆమె వివరణ ఇస్తూ, "చాలా ఏళ్ల క్రితం గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో నేను ఒక సినిమా చేశాను. ఆ సినిమాలో ఒక చిన్న పిల్లాడిని ఎత్తుకుని రైల్వే ట్రాక్‌పై పరుగెత్తే సన్నివేశం ఉంది. ఆ అబ్బాయి ఎవరో కాదు, చిన్నప్పటి అల్లు అర్జున్. బన్నీని అలా ఎత్తుకుని డ్యాన్స్ ఎలా చేయాలో నేనే నేర్పించాను" అంటూ నవ్వుతూ పాత జ్ఞాపకాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం 'పుష్ప' చిత్రాలతో పాన్ ఇండియా స్టార్‌డమ్ అందుకున్న అల్లు అర్జున్, దర్శకుడు అట్లీతో ఒక భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సమయంలో రాధిక చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఆమె చేసిన ఫన్నీ కామెంట్స్‌ను అల్లు అర్జున్ అభిమానులు కూడా సరదాగా ఆస్వాదిస్తూ షేర్ చేస్తున్నారు.

## 'ధురంధర్' క్రేజ్ 30 ఏళ్ల నాటి నటుడిని ఎలా కనిపెట్టారంటే..!


(తెలంగాణ పత్రిక) 29 మార్చి




ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తున్న 'ధురంధర్: ది రివెంజ్' సినిమా పై క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. సినిమా భారీ విజయం సాధించడమే కాకుండా, అందులోని చిన్న చిన్న వివరాలపై కూడా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా, ఓ కీలక పాత్ర పోషించిన నటుడి గురించి నెటిజన్లు చేస్తున్న ఓ విశ్లేషణ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బలూచిస్తాన్ యునైటెడ్ ఫోర్స్ నాయకుడిగా 'షిరానీ' అనే పాత్రలో కనిపించిన నటుడు ఎవరా అని నెటిజన్లు ఆరా తీశారు. అతను 30 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న నటుడు బిమల్ ఒబెరాయ్ అని, గతంలో దలేర్ మెహందీ పాపులర్ సాంగ్ 'హో జాయేగీ బల్లే బల్లే'లో కనిపించారని ఒక యూజర్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ కావడంతో, స్పై సినిమాపైనే నెటిజన్లు స్పైయింగ్ చేస్తున్నారంటూ కామెంట్లు వెల్లువెత్తాయి. ఆదిత్య ధర్ దర్శకత్వంలో, రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన ఈ చిత్రం పాన్-ఇండియా స్థాయిలో అద్భుతమైన స్పందనతో భారీ వసూళ్లను రాబడుతోంది. ఆయుష్మాన్ ఖురానా, అనుపమ్ ఖేర్ వంటి ప్రముఖులు సినిమాపై ప్రశంసలు కురిపించారు. అయితే, ఈ చిత్రం ప్రభుత్వ అనుకూల ప్రచార చిత్రమని కొందరు విమర్శిస్తున్నారు.ఈ వాదనలు ఎలా ఉన్నా, 'ధురంధర్' ఫ్రాంచైజీ మాత్రం ఆధునిక బాలీవుడ్ సినిమాలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

## బైక్ రేసింగ్, ఫ్యామిలీ ఎమోషన్‌కి బాగా కనెక్ట్ అవుతారు

(తెలంగాణ పత్రిక) 29 మార్చి



శర్వానంద్ హీరోగా అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై రూపొందిన హై-ఆక్టేన్ రేసింగ్ డ్రామా 'బైకర్'. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ అడ్వంచరస్ చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమా డాల్బీ, ఎపీక్యూ, 4 డీఎక్స్, పీసీఎక్స్ వంటి ప్రీమియం ఫార్మాట్లలో ఏప్రిల్ 3న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష్ రెడ్డి మీడియాతో చిత్ర విశేషాలు పంచుకున్నారు. ఇది 100% థియేటర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా. డాల్బీ విజన్‌లో కూడా షూట్ చేశాం. ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరూ ఈ సినిమా సౌండ్ డిజైన్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు. ఖచ్చితంగా ఈ సినిమా థియేటర్‌లో చాలా మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. బైక్ అనేది అందరికీ ఒక ఎమోషన్. ఇందులో రేసింగ్‌తో పాటు చాలా మంచి ఫ్యామిలీ ఎమోషన్ ఉంది. ఫాదర్-సన్ మధ్య ఉండే ఎమోషన్ ఆడియన్స్‌కి ఖచ్చితంగా కనెక్ట్ అవుతుంది. ఈ సినిమాలో రేసింగ్ సీక్వెన్స్‌లను రియల్ రేసర్స్‌తో చిత్రీకరించాం. ఆ సమయంలో చాలా యాక్సిడెంట్లు జరిగాయి. ఈ సినిమా రెండు టైమ్‌లైన్స్‌లో జరుగుతుంది. ఇండియాలో ఈ స్పోర్ట్స్‌కి రావాల్సిన పాపుపరిటీ రాలేదు. ఇందులో రాజశేఖర్ క్యారెక్టర్‌తో ఇదే అంశాన్ని ప్రెజెంట్ చేస్తున్నాం. ఇండియాలో శ్యామ్ కొఠారి అనే వెటరన్ రేసర్ ఉన్నారు. కానీ ఆయనకి క్రికెట్‌లో కపిల్ దేవ్‌కి వచ్చినంత గుర్తింపు రేసింగ్‌లో రాలేదు. కపిల్ దేవ్‌కి ఉన్నంత గుర్తింపు శ్యామ్ కొఠారికి కూడా రావాలనేదే నా మోటీవ్. ఇది ఫిక్షనల్ స్టోరీ అయినప్పటికీ రేసింగ్ విషయంలో కొన్ని ట్రూ ఇన్సిడెంట్స్‌ను స్ఫూర్తిగా తీసుకున్నా. రాజశేఖర్ కోచ్ అలాగే ఫాదర్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఆయన క్యారెక్టర్ రెగ్యులర్ ఫాదర్‌లా ఉండదు. ఆయన చుట్టూ ఒక కథ తిరుగుతుంది. ఆయన ఆ క్యారెక్టర్ చేయడంతో ఎమోషన్ ఇంకా స్ట్రాంగ్ అయ్యింది. యూవీ క్రియేషన్స్‌లో చేసిన ప్రతి సినిమా విజువల్‌గా, టెక్నికల్‌గా చాలా గ్రాండ్‌గా ఉంటుంది. కథ నచ్చితే ఆ కథ కోసం ఎక్కడా రాజీ పడకుండా ఖర్చు చేస్తారు. ఈ సినిమా కోసం శర్వా దాదాపుగా 23 కేజీలు తగ్గారు. ఆయన పెర్ఫార్మెన్స్ టెర్రిఫిక్‌గా ఉంటుంది. శర్వా ఈ సినిమాను తన కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్ అని చెప్పారు. మాళవిక ఈ సినిమాలో చాలా కీలక పాత్ర పోషించింది. వంశీతో ట్రైలర్ అద్భుతంగా ఉందని ప్రభాస్ చెప్పారు. ఆయన మా సినిమా కోసం ట్వీట్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. జిబ్రాన్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యూజిక్ ఇచ్చారు. చివరి 40 నిమిషాలు ఇందులో అవుట్‌స్టాండింగ్ మ్యూజిక్ ఉంటుంది. దిల్ రాజుకి ఈ సినిమా చాలా నచ్చింది. నా నెక్స్ట్ సినిమా ఆయనతోనే చేయబోతున్నారు. చాలా డిఫరెంట్‌గా ఉండే కథ అది.

## 'రేపు ఉదయం 10 గంటలకు'(అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ

(తెలంగాణ పత్రిక) 29 మార్చి




హెబ్బా పటేల్ .. చైతన్యరావు .. అభినవ్ గోమఠం ప్రధానమైన పాత్రలను పోషించిన సినిమా 'రేపు ఉదయం 10 గంటలకు'. కామెడీ టచ్ తో సాగే సస్పెన్స్ థ్రిల్లర్ ఇది. గతంలో 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'.. 'ఓ పిట్టకథ' సినిమాలకి దర్శకత్వం వహించిన చెందు ముద్దు, ఈ సినిమాను తెరకెక్కించాడు. మార్చి 14వ తేదీన థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేశారు. ఈ నెల 27వ తేదీ నుంచి 'అమెజాన్ ప్రైమ్'లో స్ట్రీమింగ్ కి వచ్చింది. హైదరాబాదులో మల్లేశం (అభినవ్ గోమఠం) అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తూ ఉంటాడు. ఓ రాత్రి వేళ అతను ఒక డెడ్ బాడీని తీసుకుని కాకినాడ బయల్దేరతాడు. ఆ డెడ్ బాడీతో పాటు ఆ వ్యక్తి తాలూకు మేనేజర్ రామ్మూర్తి (ఇంటూరి వాసు) ఉంటాడు. సమయానికి డెడ్ బాడీని కాకినాడకు చేర్చమని అతను మల్లేశాన్ని రిక్వెస్ట్ చేస్తాడు. మర్నాడు ఉదయం 10 గంటలకల్లా కాకినాడ చేరుస్తానని మల్లేశం అతనికి ధైర్యం చెబుతాడు. హైదరాబాద్ కి చెందిన ప్రసాద్ - కీర్తి ప్రేమించుకుంటారు. పెద్దలను ఎదిరించలేక పారిపోతుండగా బైక్ ఆగిపోతుంది. దాంతో అటుగా వస్తున్న మల్లేశం అంబులెన్స్ ఎక్కుతారు. కీర్తి తండ్రి ఫోన్ చేసి విషయం చెప్పడంతో, ఆ జంటను పట్టుకోవడానికి ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ 'ఆర్ముగం' కాకినాడ రూట్లో బయల్దేరతాడు. ఇక అదే దారిలో రఘు (చైతన్యరావు) దివ్య (హెబ్బా పటేల్) కార్లో వస్తుంటారు. పెళ్లికి ముందు ఒకసారి ఆ అనుభవం ఎలా ఉంటుందో చూడటం కోసం అతను దివ్యను మాట్లాడుకుంటాడు. ఆ కాసేపట్లోనే దివ్యతో రఘుకి సాన్నిహిత్యం పెరుగుతుంది. తనకి రవీందర్ ( శ్రీకాంత్ అయ్యంగార్) కారణంగా ప్రాణాపాయం ఉన్న విషయాన్ని ఆ సమయంలోనే ఆమె రఘుకి చెబుతుంది. మరునాడు ఉదయం 10 గంటలకల్లా తనని కాకినాడకు చేర్చమని ఆమె అతన్ని రిక్వెస్ట్ చేస్తుంది. ఇక జానీ (ఇమ్మాన్యుయేల్) కనకరాజు (దామరాజు కిరీటి) డ్రగ్స్ కి సంబంధించిన ముఠాను తప్పించుకుని కాకినాడ రూట్లో పారిపోతూ ఉంటారు. మరునాడు ఉదయం 10 గంటలకల్లా కాకినాడ చేరుకోవాలనేది వాళ్ల ఆలోచన. కీర్తి తండ్రి ఎవరు? దివ్య తనని ఎవరు చంపుతారని భయపడుతోంది? కనకరాజు - జానీని వెంటాడుతున్న మాఫియా ముఠాకి నాయకుడు ఎవరు? మల్లేశం తన అంబులెన్స్ లో తీసుకుం వెళుతున్న డెడ్ బాడీ ఎవరిది? అనే అంశాలు ఈ కథలో ప్రధానమైనవిగా కనిపిస్తాయి. ఇది ఒక్క రాత్రిలో జరిగే కథ. ఒక్క రాత్రి ఎన్నో సంఘటనలకు .. సన్నివేశాలకు నిలయంగా కనిపిస్తూ ఉంటుంది. ప్రతీ రోజు రాత్రి హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్లే వారు ఎంతోమంది ఉంటారు. ఎవరి అవసరం కోసం వారు తమ గమ్యస్థానం దిశగా సాగిపోతూనే ఉంటారు. అయితే తరుముకొస్తున్న ప్రమాదం బారి నుంచి తప్పించుకోవడానికి ఎవరికి వారిగా బయల్దేరిన కొందరు ఎలాంటి పరిస్థితులలో తారసపడతారు? అనేది ఈ కథలోని ప్రధానమైన అంశం. హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్లే హైవే పై ప్రధానమైన పాత్రలను పరిగెత్తిస్తూనే, వాళ్ల జీవితాలలోని ఎమోషన్స్ ను ఆవిష్కరించడానికి దర్శకుడు తన వంతు ప్రయత్నం చేశాడు. ప్రేమ .. సంతోషం .. ఆనందం .. డబ్బు కోసం ఆయా పాత్రలు పరిగెత్తే విధానాన్ని .. అందుకు గల కారణాలను ఆసక్తికరంగా చెప్పడానికి తమవంతు ప్రయత్నం చేశారు. ఆడియన్స్‌ను ఆలోచింపజేసేలా దర్శకుడు ఈ కథను అల్లుకుంటూ వెళ్లాడు. కాంత .. కనకం .. కీర్తి .. అనేవి వెంటపడితే దక్కేవి కాదు, వాటంతట అవి రావాలనే ఒక కొటేషన్ చుట్టూ దర్శకుడు తయారు చేసుకున్న ఈ కాన్సెప్ట్, కామెడీ టచ్ తో సాగుతుంది. చాలావరకూ ఈ కథ హైవేపైనే పరిగెడుతుంది. ఛేజింగులు గట్రా హడావిడి ఉంటుంది. కథలో కొత్తదనం కనిపించదు. గతంలో ఇలాంటి సినిమాలు చాలా చూసేశాం కదా అనే అనిపిస్తుంది. 'రేపు ఉదయం 10 గంటలకు' అనే ఈ టైటిల్ కాస్త ఆసక్తిని రేకెత్తించేదే. ఆ సమయానికి ఏం జరుగుతుంది? ఏం జరగనుంది? అనే ఒక ఒక కుతూహలం పెరుగుతుంది. పాత్రలన్నీ ఆ సమయానికి గమ్యం చేరుకోవలసి ఉంటుంది. అయితే చేరుకుంటారా లేదా? అనే ఒక ఉత్కంఠత మనకి కలగదు. ఎందుకంటే వాళ్ల సమస్యకు .. ఆ సమయానికి ఆ స్థాయి ప్రాధాన్యత ఉన్నట్టుగా కనిపించదు. ఎవరి పాత్ర పరిధిలోవారు నటించారు. సునీల్ కుమార్ నామా కెమెరా పనితనం .. ప్రిన్స్ హెన్రీ నేపథ్య సంగీతం .. వెంకట ప్రభు ఎడిటింగ్ కంటెంట్ కి తగినట్టుగానే సాగుతాయి. చివర్లో ఒక చిన్న ట్విస్ట్ తో సింపుల్ కంటెంట్ ను తనదైన స్టైల్లో ఆవిష్కరించడానికి దర్శకుడు ప్రయత్నించాడు. అయినా ఇది పెద్దగా ప్రభావితం చేయలేకపోవడం కనిపిస్తుంది.

## క్యాస్ట్ నో రెలిజియన్ సర్టిఫికెట్ కు దరఖాస్తు చేసుకున్న తమిళ దర్శకనటుడు



(తెలంగాణ పత్రిక) 29 మార్చి

ప్రముఖ నటుడు, దర్శకుడు ఆర్. పార్తిబన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తనకు కులం, మతం లేదని అధికారికంగా ధ్రువీకరించే సర్టిఫికెట్ కోసం చెన్నైలో దరఖాస్తు చేశారు. ఇటీవల ఓ సినిమా కార్యక్రమంలో తన కులాన్ని ప్రస్తావించి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. నిన్న ఆయన ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలు తనను తీవ్రంగా బాధించాయని, తనకు నిజంగా కులం, మతంపై నమ్మకం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సర్టిఫికెట్ పొందితే, సినీ పరిశ్రమలో ఇలాంటి ధ్రువపత్రం అందుకున్న తొలి వ్యక్తిని తానే అవుతానని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా ప్రచార కార్యక్రమంలో పార్తిబన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తనను తాను 'నేను రాధాకృష్ణన్ పార్తిబన్, ఒక నాయుడు అబ్బాయిని' అని పరిచయం చేసుకున్నారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగింది. ఆయనపై విమర్శలు వెల్లువెత్తడంతో, అది పొరపాటున నోరు జారి వచ్చిన మాట అని పేర్కొంటూ ఆయన ఇప్పటికే పలుమార్లు క్షమాపణలు చెప్పారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143